తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
1 ఫిబ్రవరి 2025
సంపుటి : 221
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# చెల్లని వేయినోటు కేసీఆర్

తెలంగాణను అప్పులకుప్పగా చేసిన ఘనుడు

- తెలంగాణను అప్పులకుప్పగా చేసిన ఘనుడు
- పదేళ్లలో 7లక్షల కోట్లు అప్పు చేసి..ధనిక రాష్ట్రమని అబద్దాలు
- ఫామ్‌హౌజ్ జీవితంతో ప్రజలకు సంబంధాలు తెగిపోయాయి
- ఎవరేం చేశారో లెక్కలు చెప్పడానికి నేను సిద్ధం
- అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతా..ఎవరేం చేశారో తేలుద్దాం
- టిక్‌టాక్ లైకులతో సంబరపడి పోతున్న కేసీఆర్
- మొగిలిగిద్ద సభలో నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి,తరంగాలు**

ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చి, రాష్ట్రపై ఏడు లక్షల కోట్లు అప్పు పెట్టిన కెసిఆర్, చెల్లని వేయిరూపాయిల నోటు లాంటి వాడని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. -మిగతా 2 లో



## పేదల బాధలను పట్టించుకోని ఆప్

- అందరికీ ఇల్లు ఉండాలన్నదే నా కల
- ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,**

ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలన్నదే తన కల అని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ద్వారకా ప్రాంతంలో మోడీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో మోడీ మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తనకు సొంతిల్లు లేదని.. -మిగతా 2 లో



## తాను కొడితే మామూలుగా ఉండదు

### గట్టిగా కొట్టడం తనకు అలవాటు

- కాంగ్రెస్ ఏడాది పాలనలోనే రాష్ట్రం దివాళా
- అప్పడే కరెంట్ కోతలు..నీటి సమస్యలు
- పాజెక్టులను పూర్తిగా పండబెట్టారు
- కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారు
- నేను చెప్పినా వినకుండా కాంగ్రెస్‌కు ఓటేసి అనుభవిస్తున్నారు
- జహీరాబాద్ బిఆర్ఎస్ నేతల భేటీలో కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు

**గజ్వేల్,**

తాను కొడితే మామూలుగా ఉండదని.. గట్టిగా కొట్టడం తన అలవాటని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. ఈ మేరకు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో బిఆర్ఎస్ నేతల సమావేశంలో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా -మిగతా 2 లో



## కేసీఆర్ ఫామ్‌హౌజ్ వీడి అసెంబ్లీకి రావాలి

- పిట్టలదొర మాటలు కట్టిపెట్టి ప్రజల్లో తిరగాలి
- సమస్యలు తెలుసుకుని మాట్లాడితే సమాధానం చెబుతాం
- కేసీఆర్ గంభీర వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,**

కేసీఆర్ గర్జనలు, గంభీరాలు గమనిస్తున్నామని మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఫామ్ హౌస్‌లోనే ఉండి మాట్లాడతారా.. లేక అసెంబ్లీకి వస్తారా అని ప్రశ్నించారు. -మిగతా 2 లో

# ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా భారత్

### వికసిత్ భారత్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం


- సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతతో ఆదర్శం
- మూడో టర్మ్‌లో ..మూడురెట్ల వేగంతో అభివృద్ధి
- బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం
- స్వయంసమృద్ధి, స్వావలంబన దిశగా దేశం పురోగతి
- 370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులు
- 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చాం
- 3కోట్ల మంది పేదలకు ఇల్లు నిర్మించబోతున్నాం
- కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'
- ప్రయాగ్‌రాజ్ తొక్కిసలాట ఘటన విచారకరం
- పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం





**న్యూఢిల్లీ,తరంగాలు**

సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతలో ఈ ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచిందని, మన ముందున్న ఏకైక లక్ష్యం.. 'వికసిత్ భారత్' నిర్మాణమే..అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. -మిగతా 2 లో



## రాష్ట్రపతి ముర్ముపై సోనియా అసహజ వ్యాఖ్యలు

- తీవ్రంగా ఖండించిన రాష్ట్రపతి భవన్
- సోనియాది పూర్ టేస్ట్ అంటూ కామెంట్స్

**న్యూఢిల్లీ,**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సోనియా గాంధీ వ్యాఖ్యలపై ఇప్పటికే బీజేపీ నేతలు విరుచుకుపడుతుండగా.. తాజాగా సోనియా గాంధీ కామెంట్స్‌పై రాష్ట్రపతి కార్యాలయం స్పందించింది. సోనియా వ్యాఖ్యలకు -మిగతా 2 లో




## ట్యాక్స్ ఫ్రీ రాష్ట్రంగా సిక్కిం

- అక్కడ ఆదాయపు పన్ను వర్తించదు
- ఎంత సంపాదించుకున్న నో ట్యాక్స్

**న్యూఢిల్లీ,**

రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఆదాయ పన్ను కూడా ఒక అంశం కావడంతో దీనిపై ఎలాంటి నిర్ణయాలు ఉంటాయన్న దానిపై ఉద్యోగుల్లో ఏటా ఆశలు ఉంటాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభం కానుండగా, -మిగతా 2 లో

## ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్ కుంభకర్ణ నిద్ర

- అసెంబ్లీకి రావాలంటేనే భయపడుతున్న నేత
- మంత్రి కోమటిరెడ్డి ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్ తరంగాలు**

అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలపై చర్చించాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాంహౌస్ లో కుంభకర్ణుడిలా నిద్రపోతున్నాడని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. అసెంబ్లీకి రావాలంటే భయపడుతున్నాడంటూ.... బిచ్చగాళ్ల అవగాహన లేకుండా మాట్లాడుతుంటే సమాధానం చెప్పాల్సిన అవసరంలేదన్నారు. కాంగ్రెస్ ఎంపీలు కొట్లాడితేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్న మంత్రి కోమటిరెడ్డి... తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పాత్ర శూన్యమన్నారు. అప్పట్లో రాజీనామా చేయడం.. బైఎలక్షన్ నిర్వహించడం.. -మిగతా 2 లో



# చెల్లని వేయినోటు కేసీఆర్

(మొదటి తరువాయి)

కేసీఆర్ రద్దయిన వెయ్యి నోటు లాంటి వారు.. ఆయనకు విలువలేదు. ఫామ్‌హౌస్‌లో ఉన్న ఆయనకు ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లున్నాయి. ఇప్పుడు మెదడు కూడా సరిగా పనిచేయడం లేదని ఘాటు విమర్శలు చేశారు. ప్రజలు తిరస్కరించినా భారాస మారలేదు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో సీఎం ప్రసంగించారు. గట్టిగా కట్టె పట్టుకుని నిలబడలేడు...గంభీరంగా గమనిస్తున్నారట..ఆయన కొడుకును, అల్లుడిని అచ్చోసిన ఆంబోతుల్లా వదిలారు...అంటూ ఘాటు విమర్శలు చేశారు. రూ.7లక్షల కోట్లు అప్పు చేసి 2023లో మాకు అప్పగించారు. గత ప్రభుత్వం రూ.18వేల కోట్లే రుణమాఫీ చేసింది. గత ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మేం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశాం. రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతాం. ఫామ్‌హౌస్‌లో ఉండి సోది చెప్పటం కాదు.. అసెంబ్లీకి రండి.. లెక్కలు చెబుతాం. ఏ గ్రామంలో ఏ రైతుకు ఎంత రుణమాఫీ చేశామో శాసనసభలో పెడతాం. కేసీఆర్‌కు చిత్తశుద్ధి, నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. రైతు భరోసా ఎగ్గొడతారని కేసీఆర్ చెబుతున్నారు. మీలాగా మాట తప్పే వ్యక్తిని కాదు. దళితులకు 3 ఎకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని అనేక హామీలు ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్‌ది. పదేళ్లు పాలించి ప్రజల దగ్గరకు వెళ్తే పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చి.. ఇక్కడి ప్రాజెక్టులను పండబెట్టారని విమర్శలు గుప్పించారు. భారాస పదేళ్లలో ఇవ్వలేని ఉద్యోగాలను ఏడాదిలో ఇచ్చాం. సోషల్ మీడియాలో నాకంటే ఎక్కువ లైక్‌లు వచ్చాయంటు న్నారు. కేంద్రమంత్రి, సీఎంగా చేసిన కేసీఆర్ సోషల్ మీడియాలో లైక్‌లు చూసి సంబరపడుతున్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొంటే. మీరో.. నేనో తేల్చుకుందాం. ప్రజలు బాధపడుతున్నారని కేసీఆర్ అంటున్నారు. ఎవరూ బాధపడటం లేదు. రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ రూ.10లక్షలు, రైతు భరోసా పథకాలు అమలు చేస్తున్నాం' అని సీఎం వివరించారు. తెలంగాణను ధనిక రాష్ట్రంగా మార్చినట్లు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్ణయాలను విమర్శించారు. తెలంగాణను అప్పుల గండం నుంచి గట్టెక్కించినట్లు ధ్వజమెత్తారు. 2023లో మా వద్దకి రూ.7 లక్షల కోట్లు అప్పు చేయడంతో వచ్చిన తెలంగాణ ప్రభుత్వం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ.18వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసింది. ఈ రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి లెక్కలు చెబుతారని నమ్ముతుంటే, ఆయన ఫామ్‌హౌస్‌లో ఉండి సోది మాట్లాడటం కాదు, నిజం చెప్పాలి. అసెంబ్లీకి రమ్మని, రైతులకు ఎన్ని రుణమాఫీలు చేశామో అసెంబ్లీ ముందు వివరంగా చెప్పాలని అన్నారు. కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే, అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. దళితుల కోసం 3 ఎకరాల భూమి, దళిత సీఎం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వంటి హామీలను ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్ కు ఉంటే, అది ప్రజల్ని మోసం చేయడమే అని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. పదేళ్ల పాటు పాలించిన కేసీఆర్, ప్రజల నుంచి తప్పించి పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టుల గురించి హామీ ఇచ్చి, స్వంత ప్రాజెక్టులలో రుణాలు చెయ్యడమే అన్యాయంగా ఉందన్నారు. అంతేకాకుండా..'అసెంబ్లీ ఎన్నికలను అడ్డు పెట్టుకుని రైతు బంధు ఎగ్గొట్టిన చరిత్ర కేసీఆర్‌ది. ఆయన ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులను మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల ఖాతాలో వేశాం. 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు కేసీఆర్ చేసిన రైతు రుణమాఫీ కేవలం రూ.18వేల కోట్లు మాత్రమే. ఇందులో మిత్తికి పోగా నికరంగా ఆయన చేసిన రుణమాఫీ కేవలం రూ.3 వేల కోట్లు మాత్రమే. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 21వేల కోట్లు రుణమాఫీ చేశాం. మేం రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ ఫాం హౌస్ కు వచ్చినోళ్లకు చోద్యం చెప్పుడు కాదు.. అసెంబ్లీకి రా లెక్కలు చెబుతాం.. రైతుల జాబితాతో సహా మేం చేసిన రుణమాఫీ లెక్కలు చూపిస్తాం.. నీకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రా.. నీలా ఇచ్చిన హామీలను ఎగ్గొట్టి పంగనామాలు పెట్టిన చరిత్ర నాది కాదు.. ఆయన గంభీరంగా చూస్తున్నడట.. ఎవరిని చూస్తున్నావ్? అచ్చోసిన ఆబోతుల్లా కొడుకు, అల్లుడిని ఊరిమీదకు వదిలిండు. జహంగీర్ పీర్ దర్గాకు, వేములవాడ రాజన్నకు నిధులు ఇస్తానని మోసం చేసినవ్.. పాలమూరును ఎరవేసి ఎండబెట్టిన దుర్మార్గుడు కేసీఆర్.. మాప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ జరిగింది, రైతు భరోసానూ ఇస్తున్నం.. మార్చి 31 లోగా రూ.10 వేల కోట్లు రైతు భరోసా వేస్తాం.. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తాం.. మొదటి ఏడాదిలోనే 55142 ఉద్యోగ నియామకాలు పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిది.. నీ నాయకత్వంపై నీకు నమ్మకం ఉంటే అసెంబ్లీకి రా.. కొడితే బలంగా కొట్టడం సంగతి పక్కకు పెడితే సరిగ్గా నిలబడటం నేర్చుకో.. ట్విట్టర్ లో ఈయనకు లైకులు ఎక్కువ వచ్చాయని చెప్పుకుంటుండు.. పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన ఆయన సోషల్ మీడియాలో లైకులు వచ్చాయని చెప్పుకుంటుండు అంటే ఆయన మానసిక స్థితి ఎట్లుందో అర్థం చేసుకోండి.. కేసీఆర్ ముందు నీ కొడుకును, అల్లుడిని దారిలో పెట్టుకో.. బీసీ కులగణన, మాదిగ వర్గీకరణపై ఫిబ్రవరి మొదటి వారంలో అసెంబ్లీ పెడుతున్నాం.. పొంకనాలు కొట్టుడు కాదు.. దమ్ముంటే అసెంబ్లీకి రా మాట్లాడుకుందాం.. ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ కు ప్రజలతో బంధం తెగిపోయింది..

# ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా భారత్

(మొదటి తరువాయి)

దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. భారత సామాజిక చేతనకు మహాకుంభమేళా నిదర్శంగా నిలుస్తోందన్నారు. దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ మూడో టర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి సాగుతోందని రాష్ట్రపతి తెలిపారు. ఆరంభంలో ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ఇటీవలే తుదిశ్వాస విడిచిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. 'మహా కుంభమేళా జరుగుతున్న సమయంలో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభించుకుంటున్నాం. ఇటీవల గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నాం' అని రాష్ట్రపతి హర్షం వ్యక్తంచేశారు. బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఉంటుందని ఆమె తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే సర్కారు.. గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే మూడు రెట్లు వేగంతో పనిచేస్తోంది. త్వరలో ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా భారత్ మారనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నాం. 25 కోట్ల మందిని దారిద్య్రం నుంచి బయటకు తీసుకొచ్చాం. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలను వేగంగా అమలుచేస్తున్నాం అని అన్నారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం. అదనంగా మూడు కోట్ల కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజనను పొడిగించాం అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద.. 70 ఏళ్లు పైబడిన ఆరు కోట్ల మంది వృద్ధులకు ఆరోగ్య బీమా అందిస్తోంది. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రవేశపెడుతున్నాం. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. యువతకు నూతన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నూతన విద్యా విధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటుచేశాం. సంస్కరణలు వేగవంతం చేశాం. ఒకే దేశం-ఒకే ఎన్నిక, వక్ఫ్ సవరణ బిల్లు అమలు దిశగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నాం అని అన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు మహిళలు నాయకత్వం వహిస్తున్నారు. ఒలింపిక్ పతకాలు సాధిస్తూ దేశం గర్వించేలా చేస్తున్నారు. వారి సాధికారకతకు కృషి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల్లో డిజిటల్ సేవల కల్పనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు గొప్ప ముందడుగు. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ కింద 91 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలకు సాధికారికత కల్పిస్తున్నాం. 3 కోట్ల మందిని లక్‌పతీ దీదీగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించాం. కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'ను మొదలుపెట్టాం. భారత్ తన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌ను ప్రయోగించే రోజు ఎంతో దూరంలో లేదు. ఎంఎస్‌ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ పథకాలు, ఇ-కామర్స్ ఎగుమతి కేంద్రాలు దేశంలో అన్ని రంగాల్లో వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నాయి.

## తాను కొడితే మామూలుగా ఉండదు

(మొదటి తరువాయి)

ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానని అన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైందని.. పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు అమాంతం పడిపోయాయని.. రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. మంచేదో చెడు ఏదో ప్రజలకు తెలుస్తుందన్నారు. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారన్న కేసీఆర్.. ఫామ్ హౌస్‌లో పంటలు తప్ప ఏముంటాయని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటుందన్నారు.

## ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్ కుంభకర్ణ నిద్ర

(మొదటి తరువాయి)



ఆంధ్రనేతల దగ్గర డబ్బులు తీసుకోవడం కేసీఆర్‌కు అలవాటుగా మారిందన్నారు. మ్మడి నల్గొండ జిల్లా, పాలమూరుకు నీళ్లు అందించే ఎస్ ఎల్‌బీసీ ప్రాజెక్టు లపై కక్షగట్టి కేసీఆర్ పూర్తి చేయలేదన్నారు. అందుకే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారంటూ... ఇప్పుడు బయటకు వచ్చిన కేసీఆర్?.. దెబ్బ కొడితే లేవలేరు అంటున్నారు ... మేము తిరగబడితే కేసీఆర్, కేసీఆర్ పార్టీ ఉండదని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కొంతమంది బీఆర్?ఎస్? నేతలు ఫోన్ టాపింగ్ కేసులో తప్పించుకొని తిరుగుతున్నారు ... అమెరికా నుంచి ఇండియాకు రావాలంటే భయపడుతున్నారని .. కేసిఆర్ కుటుంబంపై అవినీతి.. అక్రమాలపై అనేక కేసులు ఉన్నాయి . పదేళ్లలో పేదలకు ఇల్లు ఇవ్వకపోగా.. కనీసం ఎన్నికల్లో హామీ ఇచ్చిన పథకాలు అమలు చేయలేదని విమర్శించారు మంత్రి కోమటిరెడ్డి.

## పేదల బాధలను పట్టించుకోని ఆప్

(మొదటి తరువాయి)

పేదోడికి మాత్రం ఇల్లు ఉండాలన్నది తన కల అని చెప్పారు. ఢిల్లీలో పేదల కోసం కేంద్రం నిర్మించిన ఇళ్లను ఆప్ కేటాయించడం లేదని కోట్ల రూపాయలతో శీష్‌మహల్‌ను నిర్మించుకున్నవారికి పేదల బాధ అర్థంకాదని ధ్వజమెత్తారు. పేదల సొంతింటి కల నెరవేరాలంటే ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు. తమ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవడానికి దేశ రాజధాని ఆప్‌కు ఏటీఎంలా మారిందని విమర్శించారు. ఢిల్లీలో ఉన్న మహిళలంతా బ్యాంక్ ఖాతాతో ఫోన్ నెంబర్ లింక్ చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే ఖాతాలో డబ్బు జమ అయిన సందేశాన్ని అందుకుంటారన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి మంత్రివర్గ సమావేశంలో మహిళల బ్యాంక్ ఖాతాల్లో రూ.2,500 పథకంపై నిర్ణయం ఉంటుందని మోడీ స్పష్టం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న ఎన్నికల పోరు తుది అంకానికి చేరుకుంది. మరో మూడు రోజుల్లో ప్రచారం ముగియనుంది. ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం ఫిబ్రవరి 8న విడుదల కానున్నాయి. ప్రధానంగా ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

## కేసీఆర్ ఫామ్‌హౌజ్ వీడి అసెంబ్లీకి రావాలి

(మొదటి తరువాయి)

కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. అసెంబ్లీకి రాకుండా ఎక్కడికి పోతాడో చూద్దామని అన్నారు. అసెంబ్లీకి వస్తే అప్పుడు మాట్లాడతామని అన్నారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ ఏడాది కాలంలో నల్గొండ, కరీంనగర్ బీఆర్ఎస్ సభల్లో కూడా.. ఈరోజు మాదిరిగానే గంభీర ప్రకటనలే చేశారు. ఆ తర్వాత ఏమయ్యారో అందరికీ తెలిసిందేనని అన్నారు.ప్రతిపక్షనేతగా అసెంబ్లీ ముఖం చూడని వ్యక్తి తన ఉనికిని చాటుకోవడానికి, తానున్నానని చెప్పుకోవడానికి తుపాకీ రాముడిలా, పిట్టల దొర మాదిరి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. 13 నెలల పాటు ఫామ్ హౌస్‌కే పరిమితమై ఇంతకాలం మౌనంగా ఉన్నానని ఇప్పుడేదో అంటే సరిపోదన్నారు. ప్రతిపక్ష నాయకుడంటే ప్రజల్లో తిరగాలని చెప్పారు. ప్రజా సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించాలని అన్నారు. వర్షాలు వచ్చినా.. వరదలు వచ్చినా కనీసం ప్రజలను పరామర్శించలేదని.. ఫామ్ హౌస్ దాటలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా రాలేదని గుర్తుచేశారు. ప్రతిపక్ష నేతగా ఏడాది నుంచి అసెంబ్లీకి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజల్లోకి రాలేదని చెప్పారు. కేసీఆర్ జీవితమంతా ఫామ్ హౌసే అని విమర్శించారు. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ కు ఓటేశారని కేసీఆర్ వ్యాఖ్యలు నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలను అవమానించేలా ఉన్నాయని మండిపడ్డారు. ప్రజా తీర్పును అగౌరవ పరుస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలన్నా.. ప్రజాతీర్పు అన్నా కేసీఆర్‌కు ఏనాడూ గౌరవం లేదని చెప్పారు. పదేళ్లు అధికారం ఇచ్చిన ప్రజలకు ఓడిపోయిన తర్వాత ఈ రోజు వరకు కూడా కనీసం కృతజ్ఞత తెలపలేదని చెప్పారు. రాష్ట్రంలో ఉచిత కరెంట్ తెచ్చిందే కాంగ్రెస్. చరిత్ర ప్రజలకు తెలియదా. నీవంటున్న గురుకులాలను సందర్శిద్దామా. మాతో వస్తారా. నీవెక్కడికంటే అక్కడికి రావడానికి మేము సిద్ధంగా ఉన్నాం. అ÷-దదె గదుల్లో పెట్టి విద్యార్థులను నానా ఇబ్బందులకు గురిచేసిన మీరా మాట్లాడేది. రైతుల రుణమాఫీ కోసం రూ.20 వేల కోట్లు ఇచ్చిన సంగతి కళ్లకు కనిపించడం లేదా..? అభివృద్ధి మీద చర్చకు సిద్ధమా..? ఏదైనా మాట్లాడితే దానికొక ప్రాతిపదిక ఉండాలి. ముస్లింలను కాంగ్రెస్ వాడుకుంది అంటున్నావు. వాడుకుని వదిలేసే చరిత్ర కేసీఆర్‌ది' అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.

## రాష్ట్రపతి ముర్ముపై సోనియా అసహజ వ్యాఖ్యలు

(మొదటి తరువాయి)

ధీటుగా అదే రేంజ్‌లో సెటైరికల్‌గా రాష్ట్రపతి కార్యాలయం కౌంటర్ ఇచ్చింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్లో చేసిన ప్రసంగంపై సోనియా గాంధీ వ్యాఖ్యలు దురదృష్టకరం. ఆమె వ్యాఖ్యలు పూర్తిగా ఖండించదగినవి. రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీది పూర్ టేస్ట్ అంటే పేలవమైన అభిరుచి అంటూ రాష్ట్రపతి కార్యాలయం కౌంటర్ ఇచ్చింది. సోనియా కామెంట్స్‌కు ఏకంగా రాష్ట్రపతి ఆఫీస్ రియాక్ట్ కావడం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ క్రమంలోనే రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీ స్పందించారు. పార్లమెంట్ ప్రాంగణంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రసంగం చివరికి రాష్ట్రపతి చాలా అలసిపోయారు. ఆమె మాట్లాడలేకపోయింది. అంతగా చదవాల్సింది కాదు. పూర్ థింగ్' అంటూ ప్రెసిడెంట్ స్పీచ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సోనియా వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ట్యాక్స్ ఫ్రీ రాష్ట్రంగా సిక్కిం

(మొదటి తరువాయి)

ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. టాక్స్ శ్లాబ్‌లు, మినహాయింపులపై ఎలాంటి ప్రకటన వస్తుందోనని ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. అయితే, ఆదాయ పన్ను గురించి పట్టింపే లేని రాష్ట్రం మన దేశంలోనే ఒకటి ఉంది. ఎందుకంటే, ఆ రాష్ట్రంలో ఆదాయ పన్ను 100శాతం రద్దయింది. ఆ రాష్ట్రం.. 'సిక్కిం' ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వరుసగా ఎనిమిదో బ్జడెట్ సమర్పణకు సిద్ధమయ్యారు, ఫిబ్రవరి 01 శనివారం రోజున కేంద్ర బ్జడెట్ 2025ను సమర్పిస్తారు. ఈ నేపథ్యంలో, భారతదేశంలోని ఏకైక పన్ను రహిత రాష్ట్రమైన సిక్కిం ఇప్పుడు హెడ్‌లైన్స్‌లోకి వచ్చింది. ఆదాయ పన్ను చట్టంలోని ఆర్టికల్ 371(ఈ) కింద, సిక్కిం నివాసితులు పూర్తి ఆదాయ పన్ను మినహాయింపును పొందుతారు. 1975లో, ఇండియన్ యూనియన్‌లో సిక్కిం రాష్ట్రం విలీనమైన సమయంలో, భారత ప్రభుత్వంతో ఈ రాష్ట్రం ప్రత్యేక ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందం ప్రకారం సిక్కిం ప్రజలకు పన్ను చెల్లింపు నుంచి మినహాయింపు లభించింది. ఈ ప్రత్యేక హక్కు అక్కడి ప్రజల ఆదాయాన్ని పెంచుతోంది .. పెట్టుబడులను ఆకర్షిస్తోంది. భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల మాదిరిగా కాకుండా, సిక్కిం నివాసితులు ఆదాయ పన్ను నుంచి 100 శాతం మినహాయింపు పొందారు, రూ.కోట్ల సంపాదించినా ఒక్క రూపాయి కూడా పన్ను కట్టక్కరలేదు. ఈ పన్ను రహిత ప్రత్యేకత సిక్కిం ఆర్థిక వృద్ధిని వడివడిగా నడిపిస్తోంది. పర్యాటకం, వ్యవసాయం / చిన్న వ్యాపారాలకు ప్రయోజనం చేకూరుస్తోంది. సిక్కిం సబ్జెక్ట్స్ రెగ్యులేషన్ 1961 కింద 'సిక్కిమీస్' గా గుర్తింపు పొందిన అందరు వ్యక్తులు.. తాము సంపాదించే వడ్డీ రాబడి, డివిడెండ్‌లతో సహా ప్రతి రూపాయి ఆదాయంపైనా పూర్తి పన్ను మినహాయింపు పొందుతారు. సిక్కిం ప్రజలకు లభించే ఈ ప్రత్యేక హక్కుకు భద్రత కూడా కల్పించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 371 (ఈ) / ఆదాయ పన్ను చట్టం 1961లోని సెక్షన్ 10 ద్వారా ఈ మినహాయింపునకు రక్షణ ఏర్పాటు చేశారు.

# పదవీ విరమణ.. సత్కారం







**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (తరంగాలు):** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఇద్దరు ఏఎస్సైలు ఏ ఆర్ ఎస్ ఐలను శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా సత్కరించారు. ఇల్లందు పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న సర్వయ్య మణుగూరు పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న నిజాం అలీ అర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న ఏ ఆర్ ఎస్ ఐ ఓం ప్రకాష్ మిశ్రాలు పోలీసు శాఖలో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది. గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ముగ్గురు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యుల వివరాలను




అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ముగ్గురు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీతో పంచుకున్నారు. అనంతరం జిల్లా పోలీసు శాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, హోమ్గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నుంచి మోత్కూర్ వరకు పెద్ద వాగులో గంగమ్మ పరుగులు



**ఆలేరు ఆర్సీ, జనవరి 31(తరంగాలు):** ఆలేరు అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఆలేరు నుండి మోత్కూరు వరకు పెద్దవాగులో గంగమ్మ పరుగులు పెడుతుంటే ఆయా గ్రామాల రైతులు ఆనందానికి హద్దులు లేకుండా చేసిన బీర్ల ఐలయ్యకి ఇక్కడ రైతులు పాదాభివందనాలు తెలుపుతున్నారు. కానీ గతంలో ఎంతోమంది ఎమ్మెల్యేలు వచ్చారు పోయారు నాయకులు నిజంగా ప్రజల కోసం ప్రజా సేవ కోసం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి అండ దండలతో ఆలేరును ఎంతో అభివృద్ధి చేయాలన్న పట్టుదలతో ఐలయ్య చేస్తున్న ప్రతి పని ఇక్కడి ప్రజలను సంబర పరుస్తుంది. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా పథకాలను వివరిస్తూ ఆయన చేస్తున్న సేవ మరువలేనిది. కానీ ఏది ఏమైనా అయన కృషితో జనవరిలో ఫిబ్రవరిలో ఆలేరు వాగు రావడం ఇక్కడ రైతులు ఎమ్మెల్యే కృషి గురించి రైతులు మాట్లాడుతుంటే ఆ రైతుల మాటలు వింటుంటే కళ్ళల్లో ఆనంద భాష్యాలు వస్తున్నాయి. నిజంగా ఇంత మంచి నాయకునితో మేం ఉన్నందుకు గర్వపడుతున్నామని కాంగ్రెసు పార్టీ ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్ పత్రికల వారితో మాట్లాడుతూ తెలిపారు.

# రోడ్డు ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఆలేరు పోలీసుల సహాయక చర్యలు



**ఆలేరు ఆర్సీ, జనవరి 31(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు శివారు ప్రాంతంలో శుక్రవారం రోజు తెల్లవారు జామున 2 గంటల ప్రాంతంలో భూపాలపల్లి నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ఇసుక లారి దాని ముందు వెళ్తున్న ఇంకొక లారీని ఢీకొట్టడం వల్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఐంది. ఈ విషయం తెలుసుకున్న ఆలేరు పోలీసులు సత్వరమే స్పందించి ప్రమాదం జరగకుండా కోన్స్, ఇండికేషన్ లైట్స్ వేసి వాహనాలను సురక్షితంగా పంపారు. లారి యజమాని మారుతికి సమాచారం ఇచ్చి డ్రైవర్ పవన్ ను ఆసుపత్రికి పంపారు. అటు తర్వాత క్రేన్ తో లారీని సురక్షిత ప్రాంతంలో వదిలి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ ప్రమాద ఘటనకు వెంటనే స్పందించిన ఆలేరు పోలీస్ స్టేషన్ పెట్రోల్ మొబైల్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జహంగీర్,కానిస్టేబుల్ ప్రసాద్ మరియు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,కానిస్టేబుల్ సైదులులకు లారి యజమాని మారుతి ధన్యవాదాలు తెలిపారు.

# నూతన క్యాలెండర్ని ఆవిష్కరించిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు

**-డాక్టర్ బి ఎల్ నారాయణ గౌడ్**

**ఆలేరు ఆర్సీ, జనవరి 31(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు బి ఎల్ నారాయణ గౌడ్ చేతుల మీదుగా నేటి సామాన్యుడు దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించారు . ఈ సందర్భంగా బి ఎల్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ సామాన్యుడికి అర్థం అయ్యే భాషలో ఆరోగ్య సమస్యలపై విశ్లేషణలు , ఆరోగ్య సూత్రాలు మరియు గ్రామీణ వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే బాధ్యత విషయంలో నేటి సామాన్యుడు దిన పత్రిక అందించిన సహకారం మరిచిపోలేమని గుర్తు చేశారు . గ్రామానికి పట్టు కొమ్మలు గ్రామీణ వైద్యులు అని కనిపించే సంజీవిని పర్వతం ఆర్ ఎం పి అని యావత్ ప్రపంచానికి చాటి చెప్తున్న నేటి సామాన్యుడు దిన పత్రిక యాజమాన్యానికి , పాత్రికేయ బృందానికి




సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా నాయకులు వంగ శ్రీనివాస్ నేత, అంబటి రాజయ్య నేత , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల నాయకులు అత్రి , అచ్చయ్య , శ్రీనివాస్ , ఉపేందర్ , టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , నేటి సామాన్యుడు దిన పత్రిక ప్రతినిధులు నజీర్ ఖాన్ , గుర్రం మల్లేష్ నేత , దంతూరి సుమలత గౌడ్ , పోచం కన్నయ్య , పగడాల అంబదాస్ తదితరులు పాల్గొన్నారు .

# ఇంటర్ బోర్డు తీసుకున్న నిర్ణయాలు సరైనవి కావు-సింగబోయిన మల్లేశం



**ఆలేరు ఆర్సీ, జనవరి 31(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు తీసుకున్న నిర్ణయాలు సరైన కావని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల అధికార ప్రతినిధి సింగబోయిన మల్లేశం అన్నారు. బుధవారం జరిగిన రాష్ట్ర కమిటీ సర్వ సభ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోని విద్యాధికారులకు వినతి పత్రాలు సమర్పించడం కోసం ఆదేశాలు చేయడం జరిగింది. ఆదేశాల మేరకు గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు 15 రోజుల పరీక్షల ముందు ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును వ్యతిరేకిస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ముందస్తుగా ఇలాంటి ఏర్పాట్లు చేస్తే స్వాగతిస్తామని అన్నారు. ఇలా ముందస్తు కెమెరాల ఏర్పాటుతో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి లోనై అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ విషయంలో ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ స్పందించి ఈ విషయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు జూనియర్ కళాశాలలు ప్రాక్టికల్, థియిరీ సెంటర్లకు అనుమతి ఇవ్వమని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు తిరిగి ఆలోచించాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శి బత్తుల శంకర్, జాయింట్ సెక్రటరీ మదిర మల్లెశం, దరిపల్లి ప్రవీణ్,జంగయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్, మల్లేశం, పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

# డిపో ఆధ్వర్యంలో ప్రగతి చక్ర అవార్డ్స్ కార్యక్రమం





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 31(తరంగాలు):** కొత్తగూడెం డిపోలో ఆధ్వర్యంలో శుక్రవారం ప్రగతి చక్ర అవార్డ్స్ కార్యక్రమం జరిగింది. గత డిసెంబర్ నెలకు సంబంధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్లు డ్రైవర్లు మెయింటెనెన్స్ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. అనంతరం జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన డ్రాయింగ్ కాంపిటీషన్ ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లో గెలుపొందిన వివేకవర్ధిని స్కూల్ ప్రియదర్శిని డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్నారు. ఇట్టి కార్యక్రమానికి వన్ టౌన్ సిఐ కరుణాకర్, డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ సూపర్వైజర్లు ఉద్యోగులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వధించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, జనవరి 31(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనాజీపూర్ గ్రామానికి చెందిన శ్రీరామ్ నరసింహ యాదవ్-చంద్రకళల కుమారుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీరామ్ శరత్ యాదవ్- లాస్యప్రియాల వివాహం భోగారం గ్రామంలోని అన్నపూర్ణ గార్డెన్స్లో జరిగింది. ఈ వివాహానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరివెంట మాజీ సర్పంచ్ పుట్ట వీరేష్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నక్కల్ చిరంజీవి, కుతాడి సురేష్,శ్రీశైలం యాదవ్, పబ్బ హరికృష్ణ గౌడ్, హీరేకర్ నాగరాజు, మోతే మనోహర్,ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందచేసిన కాసుల భాస్కర్



**ఆలేరు ఆర్సీ, జనవరి 31(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని 7వ వార్డు మార్కండేయ కాలనీలో గాలిపాటి మాదేవి ఇటీవల చనిపోవడంతో ఇట్టి విషయం తెలుసుకున్న కాసుల భాస్కర్ వారి కుటుంబ సభ్యులకు బియ్యం అందించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మీ కుటుంబానికి కాంగ్రెసు పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దూడల రాజశేఖర్, చింతగింది రేణుక వేణుగోపాల్, మెరుగు శ్రీధర్ ,ఆలేటి పాండు , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీనివాసరావుకి ఆత్మీయ సన్మానం





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 31(తరంగాలు):** సింగరేణి సంస్థ పర్సనల్ డిపార్ట్మెంట్ లో సుమారు 34 సంవత్సరాలపాటు పనిచేసి శుక్రవారం పదవీ విరమణ గావిస్తున్న జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.శ్రీనివాసరావుని సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ పూల మాలలతో శాలువాలతో జ్ఞాపికలతో ఘనముగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, డీజీఎం(పర్సనల్ ) లు ఎస్. వరప్రసాద రావు, వైవిఎల్ వర ప్రసాద్, పర్సనల్ మేనేజర్ కే..ప్రకాశ రావు, డివై.పిఎం లు బి.సుశీల్ కుమార్, బి. గట్టు స్వామి కే.శివ కుమార్, వి.అనిల్, డి.నాగేశ్వర రావు, కే.సంతోష్ కుమార్, ప్రవీణ్ కుమార్, జికే.కిరణ్ కుమార్, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ ఏఈపిఏటిబి సెల్ ఆర్సి ఐఆర్ అండ్ పిఎం ఈఈ సెల్ ఈఆర్పి కమ్యూనికేషన్ స్పోర్ట్స్ సిపిఆర్ఎంఎస్ విభాగాల డిజిఎం(పర్సనల్) లు, పర్సనల్ మేనేజర్లు, డివై.పిఎం లు, సీనియర్ పిఓలు ఇతర అధికారులు, పర్సనల్ డిపార్ట్మెంట్ల సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## -సిపిఐ డిమాండ్



**కేసముద్రం, జనవరి 31, (తరంగాలు)** అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనీ లేకుంటే భూపోరాటాలు తప్పవని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధర్మన్న భవన్ (సిపిఐ) లో సిపిఐ మండల సమితి సమావేశం నాగర బోయిన కోటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బి.అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజవాదులను తరిమికొట్టడంలో సిపిఐ కీలక పాత్ర నిర్వహించింది అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి బుక్తి విముక్తి నినాదంతో సిపిఐ సిపిఐ పోరాటాల నిర్వహించి 4,500 మంది త్యాగ ఫలితంతో నిజాం పాలన నుంచి విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమి పంచి 3,000 గ్రామాలను చేసిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలతో పాటు,భూ పోరాటాలు చేసి పేదలకు భూమి పంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్,మండల సహాయ కార్యదర్శి మందభాస్కర్, పాండురంగ చారి,చింతకుంట్ల వెంకన్న,వీరవెల్లి రవి,ఎస్ కే ఇమామ్ పూజారి చొప్పరి వెంకటయ్య గుండెల కొమరయ్య మంగి సురేష్ జూకంటి రవి,రాజబోయిన శీను,మండ శీను, గుండెల కొమరయ్య ,మంగి సురేష భూక్య దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలి









## -జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 31 (తరంగాలు):** పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ నందు 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లాఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా అర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లలో సిబ్బంది అంతా ఉత్సాహంగా పాల్గొన్నారని ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఎస్పీకి వివరించారు. అనంతరం ఎస్పీ మట్లాడుతూ పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు. అద్భుతంగా చేసిన పరేడ్ ను చూస్తే తమ శిక్షణ రోజులు గుర్తొస్తున్నాయని తెలిపారు. అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే అట్టి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు సిబ్బందికి వ్యక్తిగత కుటుంబపరమైన శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. ఈ డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు. ప్రతిభ చూపిన వారికి మెడల్స్...పోలీస్ శాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు సిబ్బందికి మెడల్స్ ను జిల్లా ఎస్పీ అందజేశారు. పోలీసు శాఖలో పనిచేస్తూ విశిష్ట సేవలందించిన పోలీస్ అధికారులు సిబ్బందికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాకు చెందిన 260 మందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మెడల్స్ ను అందజేశారు. పోలీసు శాఖలో వారి సేవలకు గాను విభాగాల వారీగా కఠిన సేవా ఉత్తమ సేవా సేవా పతకాలతో పాటు యాంత్రిక్ సురక్షా సేవా పతకాలను జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ పేరెడ్ మైదానం నందు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేసే పోలీసు అధికారులు సిబ్బందికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ పతకాలు సాధించిన వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ప్రజలలో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంచే విధంగా పోలీసు అధికారులు సిబ్బంది భాద్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బీ సిఐలు నాగరాజు, శ్రీనివాస్ అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, హెూంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డుపై కరెంట్ స్తంభాలనుతొలగించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులు చేపట్టాలి.

## -సిపిఎం పార్టీ డిమాండ్

**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 31(తరంగాలు) :** మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో శుక్రవారం సిపిఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా రోడ్డుపై ఉన్న కరెంటు స్తంభాలను తొలగించి నాణ్యత ప్రమాణాలు పాటించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మండల గ్రామ కార్యదర్శులు గుండెబోయిన రాజు వడ్లకొండ సుధాకర్లు మాట్లాడుతూ ప్రభుత్వం రవాణా సౌకర్యాన్ని సులభతరం చేస్తూ రాకపోకలు సజావుగా సాగేందుకు మండలంలోని ఓబులాపురం క్రాస్ వయా తమ్మడ పెల్లి జి నుండి పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామం వరకు రోడ్డు మంజూరు కావడం జరిగిందన్నారు.



ఇందులో భాగంగా తమనపల్లి గ్రామంలో రోడ్డుపై యున్న కరెంటు స్తంభాలను తొలగించకుండా కాంట్రాక్టర్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు నిర్మాణ పనులు ఇష్టా రాజ్యాంగ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉపయోగం లేకుండా పోయే అవకాశం ఉందన్నారు. రోడ్డుపై కరెంట్ స్తంభాలు ఉండటం వలన ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం సోషనీయమన్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి రోడ్డు నిర్మాణ పనులు నిబంధనల మేరకు జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలను సమీకరించి చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి షబానా, గ్రామ నాయకులు వేల్పుల చిలువేరి మల్లేష్,నక్క యాకయ్య, ముక్కెర రాజు, వేల్పుల రవి, ఎండి శంషుద్దీన్, వేల్పుల రాములు, పులిగిల్ల నాగరాజు, రాపర్తి సోమయ్య, మల్లేష్,ఉప్పునూతల సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## -డాక్టర్.యశస్విని

## -ఆటో నగర్,జువినైల్లో ఉచిత వైద్య,ఆరోగ్య శిబిరం

**వరంగల్,31 జనవరి,తరంగాలు :** పిల్లలు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎం.జీ.ఎం.అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పి.పీ యూనిట్) డాక్టర్.యశస్విని అన్నారు. శుక్రవారం వరంగల్ ఆటో నగర్ లోని జువెనైల్ వెల్ఫేర్ కరెక్షన్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్లో ఉచిత వైద్య శిబిరం ఎం.జీ.ఎం.అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పి.పీ యూనిట్) డాక్టర్.యశస్విని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్.ఎం. యశస్విని మాట్లాడుతూ.. విద్యార్థులందరికి హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరిగింది. స్కూల్లో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. వేడి ఆహారం, గుడ్లు, పాలు తీసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా



ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ చందర్ రావు , రామచంద్రయ్య, రామ రాజేష్ ఖన్నా,స్కూల్ సూపర్వైజర్ జీ.అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మనందరి బాధ్యత





**-జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (తరంగాలు):** రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపులో భాగంగా శుక్రవారం రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నుండి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.



వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు విధిగా ధరించాలని ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించడం సెల్ఫోన్ లో మాట్లాడటం నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలకు గురి అవుతున్నారని ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని ఆయన చెప్పారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలని దాని ద్వారా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్ కాపాడుతుందని కలెక్టర్ అన్నారు. ఈ ర్యాలీలో రవాణా పోలీస్ శాఖ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రకాశం స్టేడియం నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ మీదుగా ముర్రేడు వాగు బ్రిడ్జి వద్ద నుండి తిరిగి రైల్వే స్టేషన్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి వెంకటరమణ, సిక్స్త్ బెటాలియన్ సీఐ బ్రహ్మం, మోటార్ వెహికల్ అధికారులు మనోహర్, భీమ్ సింగ్, వెంకట పుల్లయ్య, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో విధులు నిర్వహించినప్పుడే గుర్తింపు





**-జనరల్ మేనేజర్ సెక్యూరిటీ అధికారి చందా లక్ష్మి నారాయణ**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 31(తరంగాలు):** క్రమశిక్షణతో విధులు నిర్వహించినప్పుడే గుర్తింపు లభిస్తుందని జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) అధికారి చందా లక్ష్మి నారాయణ అన్నారు. శుక్రవారం సెంటర్లో నాలుగు రోజుల పాటు జరిగిన 48వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) అధికారి చందా లక్ష్మి నారాయణ హాజరై మాట్లాడారు. సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యమని పేర్కొన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితంలోనే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా మెయిన్ గేటు వద్ద చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుందని చెప్పారు. ఎస్ అండ్ పి సి విభాగాన్ని పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుందని పేర్కొన్నారు. సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ సింగరేణి ఆస్తులు స్థలాలను పరిరక్షించాలని చెప్పారు. సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. యం.డి. జాకీర్ హుస్సేన్ ట్రైనింగ్ అధికారి మాట్లాడుతూ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం మాండేటరీ కాషనరీ ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్ ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్ క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరిగిందని తెలిపారు. అనంతరం 48వ బ్యాచ్ ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ సిబ్బంది జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) అధికారి చేతుల మీదుగా శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు నిత్యావసర వస్తువులు వితరణ గావించారు. ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక కాబడిన యం.ఏ.యం.హెచ్. జోసెఫ్, నల్లాల సతీష్ కుమార్ కు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డి.నారాయణరెడ్డి ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, జి.భాస్కర్ రెడ్డి జమేదార్, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి

**-యాదవ విద్యావంతుల వేదిక నల్గొండ జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్.**

**నల్గొండ ఆర్సి,జనవరి 31, తరంగాలు:** తెలంగాణ రాష్ట్రంలో జరిగే అతి పెద్ద జాతరలలో సమ్మక్క సారలమ్మ జాతర తర్వాత రెండవ స్థానం అతిపెద్ద జాతరైన దురాజ్పల్లి లింగమంతుల (పెద్దగట్టు జాతర) జాతర అని, అలాంటి పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని యాదవ విద్యావంతుల వేదిక నల్గొండ జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్ అన్నారు. ఈ జాతర రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమితో మొదలై మూడు రోజుల పాటు జరుగుతుందన్నారు. ఈ జాతరకు వివిధ రాష్ట్రాల నుండి దాదాపు కోటి మంది భక్తులు వస్తారన్నారు. ఈ జాతరను భారతదేశంలోని యాదవుల కుంభమేళగా పిలుస్తారని,వెయ్యేండ్ల చరిత్ర కలిగిన ఈ జాతర వివరాలను గమనిస్తే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నేటి సూర్యాపేట జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో గల హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న దురాజ్పల్లి గ్రామం పక్కనే పాలసీర్లయ్య గుట్ట అనబడే గొల్ల గట్టు పైన గత 150,200 సంవత్సరాల నుండి ఈ జాతర



జరుగుతుందన్నారు. లింగమంతుల స్వామి వివరాల్లోనికి వస్తే ఈ పెద్దగట్టు అనుబడే వంద్రుగొండ ప్రాంతం నాడు దట్టమైన అడవిగా ఉండేది. పరిసర గ్రామాల యాదవులు తమ పశువులు గొర్రెల మేపులకు ఈ కొండపైన,కొండ కింద కాపులకు వచ్చిన సమయంలో అక్కడి క్రూర మృగాలైన పులులు, తోడేళు తమ పశువులు,గొర్రెల జీవాల పైన, తమ పైన దాడి చేసేవి. ఇట్టి ప్రాణభయం ఆపదల నుండి తమను కాపాడుకోవాల్సిందిగా లింగ రూపుడైన ఆ శివుడితో వారు మొర పెట్టుకోగా ఆ శివుడే గుర్రము పైన కిరీటం ధరించి త్రిశూలంతో ప్రత్యక్షమై అక్కడి క్రూరముగాలను వేటాడుతూ రక్షణగా ఉండేవారు. అట్టి క్రూర మృగాలను సంహరిస్తున్న సందర్భంలో శక్తి రూపిని చౌడమ్మ శివునికి సహాయపడినందున ఇట్టి ఇరువురు ఈ కాపర్లకు రక్షకులు దైవాలు అయినందున శివుడిని లింగమంతుల స్వామి గాను, చౌడమ్మను శక్తి రూపిని గాను తలచి, ఆ వంద్రు గొండ పైననే రెండు గదులను కట్టించి శివునికి నైవేద్యంతోను, చౌడమ్మకు జంతు బలులతోనూ ఈ జాతరను ప్రారంభించినారు .ఇప్పటికీ పెద్దగట్టు గిరి దుర్గం పైన ఈ గదులు ఉన్నాయి. ఈ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని 1997 నుండి కోరుతున్నాము. సమైక్య రాష్ట్రంలో నిర్లక్ష్యం వహించారు. నూతన తెలంగాణ రాష్ట్రంలో కూడా టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం జరిగిందని,ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని యాదవ విద్యావంతుల వేదిక నల్గొండ జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్ ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గ్రామాలలో ఎలాంటి సమస్య లేకుండా చూసుకోవాలి



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 31,(తరంగాలు ):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల జిల్లా పరిషత్ కార్యాలయంలో పంచాయతి కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి వేసవి కాలంలో త్రాగు నీటి కి సంబంధించి, గ్రామాలలో ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని తెలపడం జరిగింది.అలాగే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు గ్రామాలలో ఫీల్డ్ విజిట్ చేసి ఏమైనా సమస్యలు ఉంటే గుర్తించి వాటిని పరిష్కరించాలని తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏ ఈ ఆర్ డబ్ల్యూ ఎస్ సుకన్య , ఏ ఈ గ్రిడ్ విజయ లక్ష్మి , ఎంపీడీఓ సుమన్, అన్ని గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# పదవికే విరమణ.. ప్రజా సేవకు కాదు

**మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్**





**వర్ధన్నపేట ప్రతినిధి, 31జనవరి, తరంగాలు:** పదవికే విరమణ అని.. ప్రజా సేవకు కాదని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట పురపాలక సంఘం (మున్సిపాలిటీ) 12 వ వార్డ్ కౌన్సిలర్ గా పూజారి సుజాత- రఘు పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పూజారి సుజాత- రఘు లను మాజీ ఎమ్మెల్యే శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ పదవీ కాలం ముగిసినా మౌలిక వసతుల కల్పనపై అధికారులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు.భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం తో పాటు మరెన్నో పదవులు పొందాలని ఆకాంక్షించారు.అనంతరం మాజీ కౌన్సిలర్ పూజారి సుజాత-రఘు మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలన తమకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించామని, వారి సహకారం మర్చిపోలేనిదన్నారు.

## మీసేవలు నేటి తరం

# పోలీసులకు ఆదర్శం

**-పదవీ విరమణ తర్వాత కూడా మీ గౌరవం తగ్గదు**

**-ఆరోగ్యం పై శ్రద్ధ వహించడం తో పాటు నిత్యం వ్యాయామానికి కొద్ది సమయం కేటాయించాలి**

**-పదవీవిరమణ పొందిన పోలీసులను సన్మానించిన**

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**వరంగల్ ప్రతినిధి,31జనవరి, తరంగాలు :** మీసేవలు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.శుక్రవారం వరంగల్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ లు సారంగపాణి, రవీందర్, రమేష్, గోవర్ధన్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పదవీ విరమణ తర్వాత కూడా మీ గౌరవం తగ్గదని,ఆరోగ్యం శ్రద్ధ వహించాలని నిత్యం వ్యాయామం కొరకు కొద్ది సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి,సురేష్ కుమార్,ఏసీపీ పార్థసారథి, సురేంద్ర,ఆర్.ఐలు సతీష్ , శ్రీనివాస్ ఆర్.ఎస్.ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖర్ ను కలిసిన ఎంపీ రవిచంద్ర



**హైదరాబాద్, 31జనవరి, తరంగాల:**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావు,డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి తదితరులు పార్లమెంటులో ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమైన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఉభయ సభల సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగం ముగిసిన తర్వాత ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసి కొద్దిసేపు ముచ్చటించారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం

**-సి పి సునీల్ దత్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 31(తరంగాలు) ఖమ్మం :**
ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు.విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు.పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఉద్యోగ విరమణ పొందిన వారు డి. వెంకటేశ్వర్లు,(సి సి ఆర్ బి ఎస్ ఐ) సిహెచ్.లింగయ్య (ఎస్సై సిసిఆర్బి)ఎంఎ.రావుఫ్, ఎస్సై, సి టి ఎస్ కె.వి.కృష్ణ రావు, ఎస్సై పిసిఆర్.బి. మంగయ్య,ఆర్ఎస్ఐ జె. మురలి కృష్ణ,ఏఎస్ఐ సిసిఆర్బి,ఎం.బాబు,ఏ ఎస్ ఐ త్రీ టౌన్ పిఎస్ ఆర్.నాగేశ్వర్ రావు,ఏ ఆర్ ఎస్ ఐ ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు,వైరా ఏసీపీ రహెమాన్,ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య,ఆర్ ఐ కామరాజు,పోలీస్ అసోసియేషన్ రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, పంతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడి కూతురు ఎంగేజ్మెంట్ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**వర్దన్నపేట,31జనవరి, తరంగాలు :**
కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండారి సతీష్ కూతురు ఎంగేజ్మెంట్ వేడుకకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు బాయ్,వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య లు హాజరయ్యారు.శుక్రవారం మండలంలోని కట్ర్యాల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండారి సతీష్ నివాసంలో ఏర్పాటు చేసిన ఎంగేజ్మెంట్ వేడుకకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు,వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య లు హాజరై కాబోయే వధువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ వలి,జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి గజ్జల సదయ్య, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, మండల పార్టీ నాయకురాలు తీగల సునీత గౌడ్, దొమ్మటి రాము,మహమ్మద్ రషీద్,కట్ర్యాల మల్లిఖార్జున స్వామి ఆలయ చైర్మన్ కట్ట వెంకటయ్య,గ్రామ నాయకులు తాటికాయల కుమార్,ఎలికట్ట రాజు,మాన్క మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాజకీయ యుద్ధభేరికి తరలిరావాలి



**-ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు**

**రాయపర్తి,31జనవరి, తరంగాలు :**
ఫిబ్రవరి 2 తేదిన జయశంకర్ ప్రాంగణం,ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో జరగనున్న "బీసీ రాజకీయ యుద్ధంభేరి సభ" కు అధిక సంఖ్యలో తరలిరావాలని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలో బీసీ రాజకీయ యుద్ధభేరి పోస్టర్ ను ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బి.సి. నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలన్నారు. బి.సి.ల రక్షణ కోసం అట్రాసిటీ చట్టం తీసుకురావాలన్నారు. బి.సి. విద్యార్థులకు పూర్తి ఫీజు రీ-ఎంబర్స్మెంట్ చెల్లించాలని, చేతి కులవృత్తులను పరిశ్రమలుగా గుర్తించి ప్రోత్సహించాలన్నారు.బి.సి. పేద బిడ్డలకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలనే డిమాండ్లతో పాటు బీసీలు రాజకీయంగా ఎదగాలని బీసీ రాజకీయ యుద్ధభేరి సభను ఫిబ్రవరి 2వ తేదీన ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని, దీనికి ముదిరాజ్ కులస్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ముద్రబోయిన వెంకటేశ్వర్లు కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ యూత్ అధ్యక్షులు నర్సింహుల రమేష్, మండల ఉపాధ్యక్షులు కాణికుంట్ల యాకయ్య, సోడెపు ఉప్పలయ్య,కుక్కల సురేష్, బాధ రవి, యాకయ్య, సంతు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది





**-బిజెపి పార్టీ పైన ప్రజలకు నమ్మకం పోయింది**
**-బిజెపి నాయకులు మతాల మధ్యల చిచ్చు పెట్టి దేశ భవిష్యత్తును ఆందోళనకరంగా మారుస్తున్నారు**
**-సిమపురి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్ లిలోతీయ గెలుపు ఖాయం**
**-ఎన్నికల అబ్జర్వర్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



**న్యూఢిల్లీ,31జనవరి, తరంగాలు :**
సిమపురి నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్ లిలోతీయ గెలుపు ఖాయమని సిమపురి నియోజకవర్గ ఎలక్షన్ అబ్జర్వర్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు.ఢిల్లీలో గత ప్రభుత్వంపై నిరాశ చెందిన ప్రజలు మార్పు కావాలని కోరుకుంటున్నారు. అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వారు కూడా నమ్ముతున్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో యాత్రతో అందరి మనసుకు దగ్గరయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే రావాలి మాకు మార్పు కావాలి అంటూ ఇక ప్రజలు కాంగ్రెస్ జెండాను గుండెకు హద్దుకుంటున్నారని, జాతీయ అధ్యక్షులు ఖర్గే అందరినీ సమన్వయం చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నారని అన్నారు.బిజెపి పార్టీ పైన ప్రజలకు నమ్మకం పోయిందని, బిజెపి నాయకులు మతాల మధ్యల చిచ్చు పెట్టి దేశ భవిష్యత్తును ఆందోళనకరంగా మారుస్తున్నారని రామకృష్ణ తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని అన్ని కులాలను మతాలను దేశాన్ని అభివృద్ధి చెందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రజల ఆదరణ చూస్తుంటే కచ్చితంగా ఢిల్లీలో కాంగ్రెస్ జెండా ఎగరవేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ సీమపూరి నియోజకవర్గ ఎలక్షన్ అబ్జర్వర్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రచారంలో మహబూబాద్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ నాయకులు శ్రీధర్, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వీధి బాలల వ్యవస్థను రూపుమాపడం అందరి భాద్యత

**-డాక్టర్ అనితా రెడ్డి**





**వరంగల్ ప్రతినిధి,31 జనవరి,తరంగాలు:**
వీధి బాలల వ్యవస్థను రూపుమాపడం అందరి భాద్యత అని వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ మరియు కాకతీయ విశ్వ విద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. జనవరి 31అంతర్జాతీయ వీధి పిల్లల దినోత్సవం సందర్భంగా వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ మరియు కాకతీయ విశ్వ విద్యాలయం పాలకమండలి సభ్యురాలు హన్మకొండ లోని వీధి బాలురు,అనాధ పిల్లలు ,డ్రాపవుట్ పిల్లల కోసం నిర్వహించబడుతున్న అర్బన్ డిప్రవడ్ రెసిడెన్షియల్ స్కూల్ పిల్లలకు విద్య యొక్క ప్రాముఖ్యత, విద్య వలన కలిగే ఉపయోగాలు వివరించి అనంతరం పిల్లలకు నోట్ బుక్స్, స్టేషనరీ, పండ్లు,బిస్కెట్లు, స్వీట్లు డాక్టర్ అనితా రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది పిల్లలు వీధుల్లో జీవిస్తూ తిండికి, చదువుకు, ఆరోగ్య సంరక్షణకు తీవ్రంగా బాధపడు తున్నారని,ఈ పిల్లలు తల్లిదండ్రుల సంరక్షణ లేకుండా అతి కష్టం మీద బ్రతుకుతున్నారన్నారు.పేదరికం, కుటుంబ విభేదాలు, అనాథత్వం, బడిబయట పడిపోయే పరిస్థితులు వీధి పిల్లల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణాలని,వీధి బాలల వ్యవస్థను రూపుమాపడం అందరి భాద్యత అన్నారు. మనందరం వీధి పిల్లల హక్కులను గుర్తించి,వారికి మెరుగైన భవిష్యత్తును అందించడానికి కృషి చేయాలన్నారు.వారి చదువు, ఆరోగ్యం, భద్రత కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, సమాజం కలిసి ముందుకు రావాలన్నారు.ప్రతి పిల్లవాడు చదువుతో, ప్రేమతో, సంరక్షణతో ఉన్న సమాజం మన లక్ష్యంగా పెట్టుకోవాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. మనం పిల్లలకు, తల్లిదండ్రులకు విద్య యొక్క ప్రాముఖ్యత తెలియజేసే అవగాహన కార్యక్రమాలు చేబడుతూ చిన్నచిన్న మార్పులతోనూ వీరి జీవితాలను మెరుగుపరచవచ్చని అది సమిష్టి కృషితో సాధ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి తోపాటు స్కూల్ ఇంచార్జ్ దీప,టీచర్స్ శ్రీనివాస్,ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ద్రోహి కాంగ్రెస్

**-ఎస్సీ రిజర్వేషన్ అమలులో కాంగ్రెస్ దొంగాట**
**-ఖమ్మంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర ఫైర్**
**-ఖమ్మం జిల్లా లోని రెండు అసెంబ్లీ స్థానాలలో మాలలకే కేటాయించిన కాంగ్రెస్**
**-అసెంబ్లీ స్పీకర్, కీలకమైన డిప్యూటీ సీఎం పదవులు సైతం మాలలకేనా? కాంగ్రెస్ కు సండ్ర ప్రశ్న**




**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 31(తరంగాలు)**
ఖమ్మం : ఎస్సీ రిజర్వేషన్ను అమలు చేసి మాదిగ సామాజిక వర్గాలను సామాజిక న్యాయం చేయాలన్న భారత సుప్రీంకోర్టు తీర్పును నిర్లక్ష్యం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ.మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్న దని సీనియర్ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ధ్వజమెత్తారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నేతలే పోటీ సభలు చేస్తున్నా పార్టీ పరంగా స్పందించడం లేదని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మండిపడ్డారు.శుక్రవారం ఖమ్మం లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణ అమలు చేయడం లేదని విమర్శించారు.సుప్రీం కోర్టు తీర్పును అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు.కానీ ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం లేదన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నేతలే పోటీ సభలు చేస్తున్నా పార్టీ పరంగా స్పందించడం లేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ వైఖరి చూస్తుంటే వర్గీకరణకు వ్యతిరేకమని భావించాల్సి వస్తుందని సండ్ర ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీగా భావించాల్సి వస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు పదవులు ఇవ్వడం లేదనీ,రాష్ట్రంలో కీలకమైన డిప్యూటీ సీఎం పదవితో పాటు అసెంబ్లీ స్పీకర్ ఖమ్మం జిల్లాలోని రెండు ఎమ్మెల్యే స్థానాలను సైతం మాదిగలకు ఒక్కటి కూడా ఇవ్వకుండా ద్రోహం చేశారని మండిపడ్డారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఎస్సీ వర్గాల వారి ఉన్నతి కోసం దళిత బంధు,ఎస్సీ కార్పొరేషన్ నిధులు,1025 గురుకులాలు, రెసిడెన్షియల్లు ఏర్పాటు చేయగా,కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలు పై శ్రద్ధ వహించడం లేదని విమర్శించారు. కెసిఆర్ దళితులకు అత్యంత ప్రాధాన్యమిస్తూ దళిత బంధు ఏర్పాటు చేసి 10 లక్షల రూపాయలు ఇచ్చారు.కాంగ్రెస్ పాలన రాగానే దళిత బంధు, ఎస్సీ కార్పొరేషన్,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ లను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది.125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మించి దేశానికే తలమానికంగా ఏర్పాటు చేస్తే,ఇవాళ ఆ విగ్రహానికి తాళాలు ధరించి ఉంచినది కాంగ్రెస్ ప్రభుత్వం.రాష్ట్ర సచివాలయానికే అంబేద్కర్ పేరును పెట్టి దళితుల పట్ల ఉన్న కెసిఆర్ చిత్తశుద్ధిని ఈ తెలంగాణ ప్రజలు గమనించాలి .ఇందిరమ్మ ఇళ్లలో ఎస్సీ,ఎస్టీ లకు అదనంగా లక్ష ఇస్తామని ప్రకటించి అమలు చేయడం లేదని ఆరోపించారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎకరం లోపు భూమి కలిగిన దళితులకు వర్తించేలా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం దళిత వ్యతిరేక చర్యలు మానుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ మాదిగ జాతికి అండగా వుంటుందని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ ను తక్షణమే అమలు చేసి ఉద్యోగాలు,స్థానిక సంస్థల్లో తమాషా పద్ధతిలో అమలు చేయాలని సండ్ర డిమాండ్ చేశారు.విలేకరుల సమావేశంలో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ లైబ్రరీ చైర్మన్ ఖమర్,మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్,టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు,నాయకులు శీలంశెట్టి వీరభద్రం, నాయకులు ఉద్యమకారులు బిచ్చల తిరుమల రావు,బొమ్మెర రామ్మూర్తి & తదితరులు పాల్గొన్నారు.

# కేతేపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**-డాక్టర్లు,సిబ్బంది పనితీరు బాగుంది**
**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ఆర్సి,31జనవరి, తరంగాలు :**
కేతేపల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది పనితీరు బాగుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, కేతేపల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్లు,వైద్య సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు.సిబ్బంది అందరూ సకాలంలో ఆసుపత్రికి రావాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఆస్పత్రి ద్వారా నిర్వహిస్తున్న వైద్య సేవలపై ఆమె ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్చనతో ఆరా తీశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలతో పాటు, సాధారణ డెలివరీలు, మాతా, శిశు సంరక్షణ తదితర అన్ని అంశాల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేస్తూ బాగా పనిచేస్తుండటం పట్ల ఆసుపత్రి వైద్యులు ,సిబ్బందిని అభినందించారు. కేతపల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి అవసరమైన లేబర్ రూమ్ ను మరింత పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటామని, డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చే రహదారి వెంట లైట్లు ఏర్పాటు చేసేందుకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. ప్రసవాలకు సంబంధించి ఈడిడి రిజిస్టర్ ను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు.హైరిస్క్ కేసులు, కవలలు , ఇతర రిస్క్ ఎక్కువగా ఉన్న కేసులను మాత్రమే ఏరియా ఆసుపత్రులు,నల్గొండ జిల్లా ఆస్పత్రికి పంపించాలని, తక్కిన వాటికి ఇక్కడే వైద్యం చేసే విధంగా చూడాలన్నారు. గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండేలా అలాగే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా పుట్టేందుకు సలహాలు, సూచనలు ఇవ్వాలని, వారు ఆకుకూరలు, బెల్లం తదితరాలు తీసుకునే విధంగా ప్రోత్సహించాలని ఆమె డాక్టర్లకు సలహా ఇచ్చారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులు, ఇతర వైద్య పరికరాలు తదితర అంశాలన్నింటిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండలంలోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్న పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర బరువు తూచే యంత్రాలు, పిల్లల వివరాలు అన్నింటిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె చిన్న పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అక్కడే విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అర్చన, డాక్టర్ దివ్య, తహసిల్దార్ మధుసూదన్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

# గాలి పోచమ్మ ఆలయ దశమ వార్షికోత్సవం

**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్లోని గాలి పోచమ్మ బస్తి ఆలయం పదవ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నానన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎన్ ఎమ్ సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి మాదాసు నర్సింహా, మాదాసు శ్రీనివాస్,కొలన్ జీవన్ రెడ్డి , ప్రశాంత్ రెడ్డి, గొంగుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తా

**ఒకరు మృతి,పది మందికి తీవ్ర గాయాలు**





**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 31(తరంగాలు) ఖమ్మం :**
బోనకల్ గ్రామ సమీపంలోని సాగర్ కెనాల్ వద్ద కూలీలతో వెళున్న ట్రాక్టర్ బోల్తా పడింది. బోనకల్ గ్రామానికి చెందిన 20 మంది కూలీలు ఏపీలోని లింగాలకు మిర్చి కోతకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో యార్లగడ్డ వరమ్మ (62) అక్కడికక్కడే మృతి చెందగా,మరో 10 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి.మృతులు పెరిగే అవకాశం ఉందని సమాచారం. క్షతగాత్రులను మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# హనుమాన్ మెడికల్ జనరల్ స్టోర్ ను ప్రారంభించిన సంజీవరెడ్డి



**కేసముద్రం, జనవరి 31, (తరంగాలు)**
కేసముద్రం మండలం కల్వల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ మెడికల్ మరియు జనరల్ స్టోర్ ను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా హనుమాన్ మెడికల్ మరియు జనరల్ స్టోర్ యజమాని,ఆర్ఎంపి వైద్యులు శీలం శ్రీనివాస్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామంలోని ప్రజలకే కాకుండా చుట్టుపక్కల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎం పి వైద్యుల సంఘం మండల ప్రెసిడెంట్ పిల్లి శ్రీనివాస్,డా.నజీర్ అహ్మద్, గ్రామ నాయకులు ఆకుల సుధాకర్, కూన భద్రాద్రి, చింతనూరి రమేష్, లింగాల పిచ్చయ్య, డొనికెని నాగేశ్వర్ రావు, డొనికెని వెంకన్న, నలమాస శ్రీను, బొల్లోజ్ వీరన్న, విజయ్, సామల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# భయం గుప్పెట్లో పోచారం గ్రామ ప్రజలు

**-పట్టించుకోని రోడ్డు భవనాల శాఖ**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 31(తరంగాలు) ఖమ్మం :**
కూసుమంచి నుండి పోచారం వెళ్లే రోడ్డు మార్గంలో రోజుకో ప్రమాదం తలెత్తుతోంది.అసలే ముప్పై మూడు మూలమడతలు ఉన్న పోచారం. వివరాల్లోకి వెళితే తరంగాలు న్యూస్ ఖమ్మం జిల్లా బ్యూరో బి.అప్పారావు ఇదే వార్తను 2023 లో పేపర్లో ప్రచురము చేసినప్పటికీ ఇంతవరకు ఆర్ అండ్ బి రోడ్డు అధికారులు పట్టించుకోకుండా ఉన్న వైనం. కూసుమంచి నుండి పోచారం వెళ్లే రహదారిలో రెండు క్వారీల మధ్య ఉన్న మూల మలుపు,ఈ మూలపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.ఈ మలుపు కింద క్వారీ యజమాన్యం రాయినీ త్రవి సొమ్ము కోట్లు గడించి ఈ సంఘటనను పట్టించుకోకుండా,ఏ క్వారీ యజమానిని అడిగిన ఇది మాది కాదు అని అడిగిన వారి మీద దౌర్జన్యం చేస్తూ కానీ ఈ మలుపు రోజు రోజుకు కుంగిపోతు ప్రజలకు వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతుంది. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ఆటూ రోడ్డు భవనాలు శాఖ గాని,మైనింగ్ శాఖ గాని,రెవిన్యూ శాఖ గాని పట్టించుకోవడం లేదు అని పోచారం గ్రామంలో ప్రజలు వారి ఆగ్రహాన్ని వెల్లడించారు.రెండు జాతీయ రహదారులను కలుపుతున్న గ్రామీణ రహదారి ఇటు హైదరబాద్ నుండి వరంగల్ వైపు వెళుటకు ఈ రోడ్డు చాలా ముఖ్యం,ఇకనైనా మా గ్రామీణ రహదారిని బాగు చేయండి అంటూ మీడియా ముందు వారి గోడును వెళ్ళబుచ్చారు పోచారం గ్రామ ప్రజలు. ఇంతకు అధికారులు,మంత్రులు,ఉన్నట్టా లేనట్టా అని గ్రామ ప్రజలు నెవ్వరు పోతున్నారు.

## జమలాపురం దర్గాలో ఘనంగా ముగిసిన గంధం జెండా పండుగ ఉత్సవాలు



కేసముద్రం, జనవరి 31, (తరంగాలు)

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సూఫీ మత గురువు హజ్రత్ ఖాజా మొయినుద్దీన్ చిష్తి ఉరఫ్ గరీబ్ నవాజ్ రహేతుల్లా అలై అజ్మేర్ షరీఫ్,రాజస్థాన్ వారి 813 సందల్ మరియు జెండా పండుగ గురువారం ప్రారంభం అయి శుక్రవారం ఉదయం దీపారాధన తో ముగిశాయి.ఖ్వాజా గరిబ్ నవాజ్ (రజి) వారి జెండా ను జమలాపురం దర్గా పీఠాధిపతి మొహమ్మద్ ఖాజా నసీరుద్దీన్ చిష్తీ నుండి జెండా ఉరేగింపుగా దర్గా కు తీసుకువచ్చి జెండాగతే వద్ద ప్రతిష్టించారు.అనంతరం సూఫీ గురువు ఖాజా నసీరుద్దీన్ చిస్తి చే సలాం మరియు, ఫాతిహా, పఠించారు, భక్తులందరూ ఆయురారోగ్యాలతో,తమ జీవితంలో సంతోషంగా ఉండాలని దువా చేశారు.ఫాతేహా అనంతరం రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన 300 మంది భక్తులకు కి లంగర్ (అన్నదానం) జరిగింది.తర్వాత ప్రముఖ వరంగల్ ఖవ్వాల్ బృందం చేత తెల్లవారే దాక ఖవ్వాలి కార్యక్రమం జరిగినది.ఈ దర్గా ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హజ్రత్ మొహమ్మద్ మతీన్ చిష్తీ (కరీంనగర్)హజ్రత్ షేక్ నిజాముద్దీన్ చిష్తీ(ఖమ్మం)హజ్రత్ మొహమ్మద్ ఖుతుబుద్దీన్ చిష్తీ (గోదావరిఖని) మహబూబ్ చిష్తీ(వరంగల్)యాకుబ్ చిస్తీ (ఇల్లందు), వజీర్ చిష్తీ, యాకూబ్ చిష్టీ,ఫయాజ్, జానీ,శ్రీకాంత్, వహీద్,ఫయీం, షఫీ, షరీఫ్, రంజాన్,ఖాజా, అజారుద్దీన్, నరసింహారావు,ఉపేందర్, సురేష్, బియబాని లు తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలి

**-స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య**



కేసముద్రం, జనవరి 31, (తరంగాలు)

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్య అన్నారు.స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య శుక్రవారం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీ యుపీఎస్ రంగాపురం,ఎంపీపీఎస్ ధర్మారం తండ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయా పాఠశాలలలోని ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ల తో పాటు వివిధ రిజిస్టర్ లను పరిశీలించారు.అదేవిధంగా రంగాపురం,ధర్మారం తండ పాఠశాలలలోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయు లకు తగు సూచనలు,సలహాలు అందజేశారు.ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులు చదువుతున్నారని,ఉపాధ్యాయులు వృత్తినిబద్ధతతో పనిచేసి వారిని తీర్చిదిద్దాలని,చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఇచ్చిన చెక్ లిస్ట్ ప్రకారం రెండు పాఠశాలల వారు డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తి చేసినందుకు,ఎఫ్ఎల్ఎన్,ఆధార్ వాలిడేషన్,పీటీఎం అప్ లోడింగ్, సీసీఈ ఎంట్రీ తదితర వివరాలు అన్ని పూర్తి చేసినందుకుగాను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అభినందించారు.అదేవిధంగా పాఠశాలల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి ని విధిగా పాటించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్,నాగనబోయిన వెంకటేశ్వర్లు తోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎం బి బి ఎస్ మెడిసిన్ లో సీటు పొందిన బొడ్డుపల్లి పరిణిత సుహానీ

**-మహావీర్ ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సేస్ లో మెడిసిన్ సీటు పొందిన బొడ్డుపల్లి పరిణిత సుహానీ కి శుభాకాంక్షలు..లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం.**



మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 31 (తరంగాలు)

మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఎకనామిక్స్ లెక్చరర్ బొడ్డుపల్లి శ్రీనివాస్,మాధురి దంపతుల కుమార్తె కుమారి బొడ్డుపల్లి పరిణిత సుహానీ హైదరాబాద్ లోని మహావీర్ ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సేస్ లో ఎం.బి.బి.ఎస్ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న సందర్భంగా వైట్ కోట్ సెర్మనీ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు జాతీయ సీనియర్ ఖోఖో అథ్లెటిక్ క్రీడాకారుడు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం.

## న్యూఢిల్లీ ఎర్రకోట ప్రాంగణంలో భారత్ పర్వ్ కార్యక్రమం






**గణతంత్ర దినోత్సవ, భారత్ పర్వ్, కార్యక్రమంలో పాల్గొన్న..**

**-మహబూబాబాద్ జిల్లా డీపీఆర్ఓ రాజేంద్ర ప్రసాద్..**

మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 31 (తరంగాలు)

గణతంత్ర దినోత్సవ సందర్భంగా న్యూఢిల్లీ ఎర్ర కోట ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన భారత్ పర్వ్ లో రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు, తెలంగాణ శకటం, తెలంగాణ టూరిజం పెవిలియన్, ఫుడ్ కోర్ట్ ను రాజ్ గోండ్ గిరిజనుల గుస్సాడి, పేరిణి తాండవ నృత్యా కొమ్ముకోయ ప్రదర్శన జరిగిందన్నారు, తెలంగాణ సంస్కృతి, కళ వారసత్వం తెలంగాణ రాష్ట్ర సుస్థిర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది.13వ శతాబ్దంలో రుద్రమ దేవి దార్శనిక నాయకత్వం నుండి ఉద్భవించిన తెలంగాణ వారసత్వం.రుద్రమ దేవి క్రీ.శ.1262-1289 మధ్య పాలించిందని, కాకతీయ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వం 1213 లో నిర్మించిన అద్భుతమైన రామప్ప దేవాలయం .తెలంగాణలోని రామప్పను యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా ప్రకటించిందన్నారు. రుద్రమ పాలనను స్ఫూర్తిగా తీసుకుంటూనే ప్రస్తుత ప్రజా ప్రభుత్వం సంపూర్ణ సామరస్యంతో పాలన అందిస్తోందని ,నేటి పాలనా ప్రగతికి అమలు చేస్తున్న అనేక పథకాలే ఇందుకు కారణం. ప్రాచీన వారసత్వం మరియు ఆధునిక నైపుణ్యాలు.ఇది కొత్త ప్రారంభం. చారిత్రక వైభవం, సాంకేతిక నైపుణ్యం తెలంగాణ చరిత్రకు గొప్ప వరం.అలాగే విభిన్న అందాలను ప్రదర్శించే సహజ మరియు సాంస్కృతిక పర్యాటక ప్రదేశాలతో రూపొందించిన తెలంగాణ రాష్ట్రం శకటం సందర్శకులను అమితంగా ఆకట్టుకుంటుందన్నారు, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు పర్యటక ప్రదేశాలతో రూపొందించిన తెలంగాణ శకటాన్ని సందర్శకులు ఆసక్తిగా తిలకిస్తున్నారు, ఈ సందర్భంగా డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, మాట్లాడుతూ ఈ వేడుకల్లో పాల్గొనే గొప్ప అవకాశం కల్పించిన స్పెషల్ కమిషనర్ హరీష్ ,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్ జగన్, జాయింట్ డైరెక్టర్ ఎన్ .వెంకటేశ్వరరావు, లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్గమ్మ తల్లి పండుగ మహోత్సవానికి పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం

**-ఆహ్వాన పత్రిక లను ఆవిష్కరించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి**

హైదరాబాద్,31 జనవరి,తరంగాలు:

దుర్గమ్మ తల్లి పండుగ మహోత్సవానికి రావాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డిని మైలారం ముదిరాజ్ సంఘం నాయకులు ఆహ్వానించారు. రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఫిబ్రవరి 13,14 వ తేదీలలో ముదిరాజ్ ల కులదైవం శ్రీ శ్రీ శ్రీ దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలు నిర్వహించనున్నారు.శుక్రవారం రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ముదిరాజ్ కుల సంఘము నాయకులు హైదరాబాద్ లోని తన కార్యాలయంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ముందుగా శ్రీ శ్రీ దుర్గమ్మ తల్లి పండుగ మహోత్సవ ఆహ్వాన పత్రికలను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మైలారం గ్రామంలో నిర్వహించే దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘము సర్పంచ్ బోయిని కుమార్, ఉపాధ్యక్షుడు ఈర్ల మల్లయ్య, సంఘము పెద్ద లిబోయిని కొమురయ్య, కార్యదర్శి బోయిని చిన్న కుమార్, కనుకుట్ల సోమయ్య, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లిసంధి దేవేందర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి,కోలా సంపత్, కిరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.





## కృషి (గాయత్రి) విద్యాలయంలో స్వయం పరిపాలన దినోత్సవం

కేసముద్రం,జనవరి 31, (తరంగాలు)

కృషి గాయత్రీ విద్యాలయంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మోడెమ్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారని తెలిపారు.ఎంఈఓ గా మోక్షిత్ , ప్రధానోపాధ్యాయుడు గా సిద్ధు, ఇంచార్జి హెచ్ఎం చరణ్, ప్రిన్సిపాల్ హర్షవర్ధన్, ఉపాధ్యాయులుగా మణి తేజ, ప్రకాష్, రామ్ చరణ్, గోపీ కృష్ణ, రిషి విష్ణు,




వర్షిత్, యశ్వంత్, అరవింద్, అంజి, చరణ్, షణ్ముఖప్రియ, పీఈటీ రాజేష్,మేఘన, సాయి దీపిక, శృతి హాసన్, సంగీత, సాన్విక, అవాసిక, అటెండర్లు గా వినయ్, రాహుల్, పి.ఎ గా శివ లు స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెగ్యులర్ ఉపాధ్యాయులు ఇంచార్జి హెచ్ఎం మోడెం శోభా రాణి, స్కూల్ ఇంచార్జి జున్ను రాకేష్ సరస్వతి ,స్రవంతి, స్పందన, శ్రీదేవి, కవిత,తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థులను తీర్చిదిద్దడంలో
# ఉపాధ్యాయుల పాత్ర కీలకం





**-ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం**
**-మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్**
**-హెచ్ఎం సాదు రమేష్ ను ఘనంగా సన్మానించిన విద్యార్థులు**

**వర్ధన్నపేట ప్రతినిధి, 31జనవరి, తరంగాలు :** విద్యార్థులను ప్రాథమిక స్థాయిలో ఓనమాలు నేర్పించి క్రమశిక్షణగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు సాధు రమేష్ శుక్రవారం పదవి విరమణ పొందారు.ఈ సందర్భంగా బ్యుల బ్యాట్రిస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ శ్రీధర్,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు రంగు అనిల్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉంటుందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు ఎన్సిసి కమాండర్ మనుజేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు డి. రాజకుమారి, ఎం అనిత,ఎండి రహీం, తాళ్లపల్లి శ్రీనివాస్, గుడి కందుల సురేష్, గాయాల సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్ ప్రతినిధి ,31 జనవరి, తరంగాలు :** ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు.జిల్లా రోడ్ల భవనాల అధికారి జితేందర్ రెడ్డి,మిషన్ భగీరథ ఈఈ వెంకటరమణారెడ్డి, జిల్లా ఉపాధి కల్పనా ఉమారాణి పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవి విరమణ పొందుతున్న అధికారులు జిల్లాలో ప్రధాన శాఖలను నిర్వర్తిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులోకి ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. వారు విధుల పట్ల నిబద్ధతో పనిచేశారని, తోటి అధికారులు,సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించాలని అన్నారు. పదవి విరమణ పొందుతున్న అధికారులతో కలిసి గత ఏడు నెలల్లో జిల్లాలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ విమానాశ్రయం,సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ గుర్తు చేశారు.వారి సేవలను అధికారులు స్ఫూర్తిగా పదవీ విరమణ ముగింపు కాదని, కొత్త ఆరంభమని, వారు తమ అభిరుచులను కొనసాగించేందుకు ఇదొక అవకాశం అని కలెక్టర్ ఉద్ఘాటించారు.వారి సేవల్లో పొందిన అపార అనుభవం మరియు జ్ఞానాన్ని సమాజ సేవకు వినియోగించాలని అన్నారు.అనంతరం పదవి విరమణ పొందుతున్న ముగ్గురు అధికారులను కలెక్టర్, అధికారులు పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించి మొమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, టీడబ్ల్యు ఐడిసి ఎస్ఈ నరేందర్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ రాజీనామా చేయాలి.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 31 (తరంగాలు)** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గంగా నదిపై సాగుతున్న కుంభమేళాలో తొక్కి సలాటలో 100 మంది చావుకు పరోక్ష కారణమైన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్నచంద్రన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో నేడు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొట్లాదిమంది భక్తులు తమ విశ్వాసాలను నమ్మకాలను ఆధారంగా కుంభమేళాకు తరలి వస్తుంటే రాజకీయ లబ్ధి కోసం అనేక తప్పుడు పద్ధతులు అవలంబిస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ లు చూపుతున్న నిర్లక్ష్యానికి ఎంతో విలువైన ప్రాణాలను కోల్పోయారని ఆవేద వ్యక్తం చేశారు. సరైన ఏర్పాట్లు చేయడంలో గాని వీఐపీల పేరుతో కార్పొరేట్లకు ఉన్నతాధికారులకు తమ పార్టీ పెద్దలకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ సామాన్య ప్రజానీకాన్ని గాలికి వదిలేసారని ఆయన ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి మృతులకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని చంద్రన్న డిమాండ్ చేశారు. ప్రతి వ్యక్తి తమ గత విషయమైన మతాన్ని ఆచారాలను హిందుత్వ శక్తులు తమ అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. శాస్త్రీయ భావాలను హేతువాద ఆలోచనల ను పెంపొదిస్తామని రాజ్యాంగంపై ప్రమాణం చేసే అధికారంలోకి వచ్చిన బిజెపి వాటిని విస్మరించటం దురదృష్టకరమని అన్నారు. ప్రజలు అభివృద్ధి నిరోధక, దోపిడి వ్యతిరేక నమ్మకాలను సాంప్రదాయాలను నుండి ఆలోచన స్థాయి నుండి అభివృద్ధి చేసుకోని దేశంలో పెరుగుతున్న అధిక ధరలు నిరుద్యోగం ఆకలి కావులు ఆర్థిక దోపిడీ వలసలు ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలు కోసం సంఘటితంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని చంద్రన్న పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి జిల్లా నాయకులు ముందంపల్లి వీరన్న బిల్లా కంటి సూర్యం, డివిజన్ నాయకులు అమ్మగారి సత్యం ఊడుగుల రాములు జక్కుల యాకయ్య, ఫైండ్ల యాకయ్య,కందాల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలు.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 31 (తరంగాలు)** మహబూబాబాద్ పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాలలో సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య ఆధ్వర్యంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి నలంద విద్యాసంస్థల కలస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గద్దర్ ప్రజాకవి నైజాం పరిపాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వ్యక్తి తన కవిత, రచనల ద్వారా ప్రజా చైతన్య కలిగించి సామాజిక అసమానతలకు కృషి చేశారు సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య మాట్లాడుతూ పెట్టుబడిదారి పెత్తందారి వ్యవస్థకు పోరాటం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్. విప్లవ వీరుడు ప్రజల గుండెల్లో స్థిర స్థాయిలో నిలిచిపోయే వ్యక్తి గద్దర్ నిరంతరం అణిచివేతలకు అన్యాయలకు,అరాచకాల కోసం పోరాటం చేశారు. గద్దర్ అన్ని రకాల అవార్డులకు అర్హులని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై కృష్ణ ప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ కెబి శంకర్ పారామెడికల్ ఇన్చార్జి పి కృష్ణారావు అధ్యాపకులు రమేష్ ఉప్పలయ్య రవిశంకర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం అవార్డ్స్‌కు ప్రతిపాదనలను
# వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ ప్రతినిధి ,జనవరి 31,తరంగాలు :** పీఎం అవార్డ్స్ కోసం తగిన ప్రతిపాదనలతో వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం సాయంత్రం సంబంధిత శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.2022 ఏప్రిల్ నుంచి 2024 డిసెంబరు ఆఖరు వరకు వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన వివరాలతో సమగ్ర నివేదికలను రూపొందించాలన్నారు. పీఎం అవార్డుల కోసం మొత్తం మూడు కేటగిరీలలో 14 అంశాలకు సంబంధించిన వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు. హర్ ఘర్ జల్ యోజన, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, పీఎం విశ్వకర్మ, ప్రధానమంత్రి ఆవాసయోజన, పీఎం స్వా నిధి, అంగన్‌వాడీ, పోషన్ అభియాన్, ప్రధానమంత్రి మాతృ వందన యోజన, పీఎం సూర్య ఘర్ ముఫ్త్‌బిజిలి యోజన, మిషన్ ఇంద్రధనస్సు,రైతులు, మత్స్యకారులు, పశుపోషకులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పథకం అమలు చేస్తున్న వివరాలను సమగ్రంగా నివేదించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి,డిఆర్ఓ విజయలక్ష్మి,ఆయా శాఖల అధికారులు డిఆర్డీఓ కౌసల్యాదేవి,జెడ్పి సీఈఓ రామిరెడ్డి,డిఎఓ అనురాధ, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు,డివి హెచ్ ఓ బాలకృష్ణ, డిపిఆర్ఈ ఇజ్జగిరి, డిసిపిఓ శ్రీదేవి,బల్దియా ఉప కమిషనర్ ప్రసన్నారాణి, మెప్మా టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**ఆలేరు ఆర్సీ, జనవరి 31(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకులు శ్రీరామ్ శరత్ యాదవ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. వారితోపాటు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సౌర శక్తిని ఉత్పత్తి చేసి ఆదాయాన్ని పొందవచ్చు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 31 (తరంగాలు)**

రైతులు ఆర్థికంగా పరిపుష్టం కావడానికి తమ బంజరు భూములు , వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల్లో సౌర శక్తిని ఉత్పత్తి చేసి ఆదాయాన్ని పొందవచ్చని మహబూబాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ స్పష్టం చేసారు.టిజి రెడ్కో, రైతులు, అర్హతగల లబ్దిదారుల నుండి సోలార్ ప్లాంట్ పెట్టుకోవడానికి , వాళ్ళ పేర్లు పొందుపరచడానికి ఆసక్తి వ్యక్తి కరణ (ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ కాల్) పిలుస్తున్నామని చెప్పారు.4000 ఎం డబ్ల్యూ సోలార్ ప్లాంట్లు రైతుల బంజరు భూములు , వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల్లో ఏర్పాటు చేసుకోవచ్చన్నారు .సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడానికి ఈ క్రింద జాబితా పొందుపరచబడినది .రైతులు, వ్యవసాయ ఉత్పత్తి సంఘాలు , రైతు సమూహాలు, నీటి వినియోగదారుల సంఘాలు, సహకార సంఘాలు, స్వయం సహాయక బృందాలు , పంచాయితీలు , గ్రామా సంస్థలు , మండల సమాఖ్యలు , డెవలపర్స్ (రైతుల భూమి లీజు ఒప్పందం ద్వారా). 33/11 కెవి సబ్ స్టేషన్ కి దగ్గర భూములు ఉండటం వలన తరలించే లైన్ ఖర్చులు తక్కువ అవుతాయని అన్నారు . 500 కె డబ్ల్యూ నుండి 2 ఎం డబ్ల్యూ వరకు ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చని , ఒక మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంటు ఏర్పాటు చేసుకోవడానికి 3.5 నుండి 4 ఎకరాల భూమి అవసరం ఉంటుంది అని తెలిపారు. టీజీ ఎన్పీడీసీఎల్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (టి.జి.ఇ.ఆర్.సి) నిర్ణయించిన టారిఫ్ ప్రకారం ఉత్పత్తి చేయబడిన విద్యుత్తును కొనుగోలు చేస్తుందని అన్నారు . బంజరు భూములు , వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములను ఆదాయ వనరులుగా మార్చుకొని, 25 సంవత్సరముల పాటు రైతులు నిలకడైన ఆదాయము పొందుతారని తెలిపారు . రైతులు ఈ అవకాశాన్ని సద్వినియో గపరుచుకోవలని , తమ బంజరు భూములు , వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల ద్వారా స్థిరమైన ఆదాయ వనరులుగా మార్చుకొని ఆర్థికంగా పరిపుష్టం కావడానికి ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని పిలుపు నిచ్చారు .మరిన్ని వివరాల కోసం మరియు దరఖాస్తు నమోదు చేసుకోవడానికి www.tgredco.telangana.gov.in . వెబ్ సైట్ లో లాగిన్ కావాలని కోరారు .దరఖాస్తు చేసుకోవడానికి 22, ఫిబ్రవరి ,2025 చివరి తేదీ అని వివరించారు . టిజిరెడ్కో డిజియం: 6304903933, జియం 9000550974 నంబర్లలో సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని కోరారు .

# ఒకరిపై అత్యాయత్నం

**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 31,(తరంగాలు):**

మండలం లోని ఉప్పుగల్లు గ్రామానికి చెందిన బండి రేణుక వయస్సు (48)సంవత్సరాలు ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం రాత్రి 10:00 గంటల సమయంలో రేణుక ఆమె తల్లికి గొడవ జరుగుతుండగా, వారి మధ్యలో పక్కింటి బండి లచ్చమ్మ, అతని కొడుకు బండి సాయిలు అనే ఇద్దరు కావాలని రేణుక తో గొడవ పడ్డారు. గతంలో అబ్బరబోయిన రవి అనే వ్యక్తితో కొట్టించినా విషయంలో, తమకు ఉన్న గొడవలను మనస్సులో ఉంచుకొని, కూడా వచ్చి రేణుక తో గొడవపడి మిమ్మల్ని భూమి మీద లేకుండా చేస్తామని అబ్బరబోయిన రవి అనే వ్యక్తి రేణుక ఇంట్లోకి వెళ్ళి భూతులు తిడుతూ,బెదిరిస్తూ, అరుస్తూ ఇంటి బయట ఉన్న గొడ్డలి తీసుకుని రేణుక పై దాడి చేశారు. అడ్డం వచ్చిన రేణుక అమ్మను గొడ్డలితో కొట్టాడు. రేణుక తల మీద, కుడి భుజం మీద తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. ఇవిషయంపై రేణుక పోలీస్ స్టేషన్ లో ధరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించ్చా అని ఎస్సై బి. రాంచరణ్ తెలిపినారు.

# ఉద్యోగుల పే స్కేలు, పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**-ఎస్ ఆర్ డి ఎస్ (ఎంజిఎన్ఆర్ ఈజిఏ ) ఉద్యోగులు**

**- పే స్కేలు,ఇతర డిమాండ్లు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని లేదంటే సమ్మెకు చేస్తామని వినతి పత్రం అందించిన ఉద్యోగులు....**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 31(తరంగాలు)**

మహబూబాబాద్ జిల్లా ఎస్ ఆర్ డి ఎస్ ఉద్యోగులకు (ఎంజిఎన్ఆర్ఈజీఏ) గత కొంత కాలం నుండి వేతనాలు అలస్యంగా వస్తున్నాయని,ఇంకా మూడు నెలల వేతనం పెండింగ్ లో ఉన్నదని,వేతనము లేకుండా జీవనం గడపడం చాలా కష్టంగా ఉన్నదని ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని స్కూల్ ఫీజులు, కిరాణం సామాన్లు,ఇంటి కిరాయి,కరెంట్ బిల్లు,పాల బిల్లు,నెల నెల ఈఎంఐ కట్టలేక ఇబ్బందులపాలు అవుతున్నామని, ఆఫీసు వెళ్లాడానికి పెట్రోల్ ఛార్జీలు/ ఆటో ఛార్జీలు కూడా లేవని, పండుగలు కూడా సంతోషంగా చేసుకోలేకపోయామని, సెలవు దినాలలో ఇచ్చిన టార్గెట్లు కూడా పూర్తి చేశామని, రాత్రింబవుళ్ళు నిద్రలు లేక గత 20 రోజులనుండి పనిచేసిన మాకు భరోసా లేకుండా చేస్తున్నారని,జీతాలు లేక మనస్తాపానికి గురై చనిపోతున్నారని,నిన్నటికి నిన్న ఒకరు మరణించారు,కానీ జీతాలు ఇవ్వలేని యెడల మేము ఉద్యోగం చేసే పరిస్థితిలో లేమని ఇదే విధంగా కొనసాగితే సమ్మెకు నోటీస్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తు ఇంకా అడ్మిన్ బిల్లులు కూడా పెండింగ్ లో ఉన్నవని అవి కూడా విడుదల చేయాలని,పలుమార్లు గౌరవ అధికారులను మరియు ప్రజా ప్రతినిధులను కలసి విన్నవించుకున్నప్పటికి ఇప్పటివరకు వేతనాలు విడుదల కాలేదని ఇంకా గత సంవత్సరం గౌరవ ముఖ్యమంత్రి పే స్కేల్ ఇస్తామని ఆదేశించిన ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని తమరికి విజ్ఞప్తి చేస్తూ మా చిరకాల కోరిక అయిన 'పే స్కేలు అమలు చేయకపోగా గత నవంబర్ 2024 నుండి "పెండింగ్ లో ఉన్న 3 నెలల జీతాలు' కూడా వెంటనే విడుదల చేసి మా న్యాయమైన కోరికలు తీర్చాలని వినతిపత్రం అందించారు.

# ఢిల్లీ సార్వత్రిక ఎన్నికల్లో బీపీ నాయక్ ప్రచారం

**-రోహిత్ చౌదరి నిబద్ధతగల నేత**
**-దేశ రాజధాని అయిన ఢిల్లీ ఈరోజు యాచించే స్థితిలో ఉంది**
**-ఢిల్లీకి పూర్వ వైభవం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాలి**
**-నరేంద్ర మోడీ,కేజ్రీవాల్ అబద్దాలు అందంగా చెప్పడంలో దిట్ట**
**-ఢిల్లీని అభివృద్ధి చేయడమే రాహుల్ గాంధీ రక్షణ కర్తవ్యం**
**-ఢిల్లీ ప్రజలు ఆలోచించి ఓటు వేయండి:బీపీ నాయక్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 31(తరంగాలు) ఖమ్మం :**

బోనకల్: కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి రోహిత్ చౌదరి నాంగులోయి నియోజకవర్గము నుండి పోటీ చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. రోహిత్ చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ మద్దతుగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీపీ నాయక్ గురువారం నిహాల్ విహార్ ప్రాంతంలో ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఢిల్లీ నేడు యాచించే స్థాయికి దిగజారి పోవడం నిజంగా బాధాకరమని వ్యక్తపరిచారు. త్రాగడానికి స్వచ్ఛమైన నీరు లేక పొరుగు రాష్ట్రాల నుండి యాచిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతుందని అన్నారు.ఢిల్లీ పట్టణానికి షీలా దీక్షిత్ సమయంలో అత్యంత ఆదరణ పేరు ప్రఖ్యాతలు వచ్చాయని తిరిగి ఢిల్లీ పునర్ వైభవాన్ని తీసుకురావడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఇది సరైన సమయమని కార్యకర్తలందరూ నిబద్ధతతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావాలని పిలుపునిచ్చారు. మోసపూరిత వాగ్దానాలు చేయడంలో నరేంద్ర మోడీ, కేజ్రీవాలు కవల పిల్లల వలే పోటీ పడుతున్నారని, ప్రజా అవసరాలు,అభివృద్ధిని మరిచి బూటకపు వాగ్దానాలు ఇవ్వడంలో ముందున్నారని ఎద్దేవా చేశారు .ఢిల్లీ దేశానికి రాజధాని కాక ఒక ప్రత్యేకమైన రాష్ట్రంగా సరైన గుర్తింపు లేదని ఆవేదన వెల్లడించారు. ఢిల్లీ ప్రజలు పెరిగిన కాలుష్యం కారణంగా సగటున 10 నుండి 12 సంవత్సరాల ఆయుష్ ను కోల్పోతున్నారని.కాలుష్యాన్ని నివారించడంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రెండు విఫలమయ్యాయని .ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని ఇవ్వడానికి దీర్ఘకాలిక ప్రణాళికలు గత దశాబ్ద కాలంగా ఏమీ జరగలేదని,కోటి ఉద్యోగాలు ఇస్తామన్న నరేంద్ర మోడీ,నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు అని కేజ్రీవాల్ తప్పుడు వాగ్దానాలతో నిరుద్యోగుల మనోభావాలతో ఆటలాడుతున్నారని, ఇలాంటివారిని తప్పకుండా ఓడించాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ,కేజ్రీవాల్ ఇద్దరూ రిజర్వేషన్లకు వ్యతిరేకమని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని నినాదానికి వ్యతిరేకమని, అట్టడుగున జీవిస్తున్న పేదలకు,మైనార్టీలకు,పీడిత వర్గాల ప్రజలకు వ్యతిరేకమని .నరేంద్ర మోడీ, కేజ్రీవాల్ నిర్ణయాలు అంబానీ ఆదానీలు లాంటి ధనవంతులను ధనవంతులుగా చేయడమే,పేదలను అత్యంత పేదలుగా మార్చడమే వాళ్ళ ధ్యేయమని అన్నారు. రాహుల్ గాంధీ నిబద్ధతగల నాయకుడని చెప్పిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే, కులగణన చేసి ప్రజల పట్ల అంకితభావాన్ని నిరూపించారని అన్నారు.నరేంద్ర మోడీ,కేజ్రీవాల్ వారి కుర్చీలను కాపాడుకోవడం కోసమే రాజకీయాలు చేస్తున్నారని దుయపడ్డారు.ఢిల్లీ ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని,కాంగ్రెస్ పార్టీకి మరల అవకాశాన్ని ఇవ్వాలని అభ్యర్థించారు. రోహిత్ చౌదరి ఒక నిబద్ధత గల నాయకుడని,నాంగులోయి ప్రజల బాధలు తెలిసిన వ్యక్తిగా,అనేక సమస్యలకు ఒకే ఒక్క జవాబుగా రోహిత్ చౌదరి ఉన్నారని,నాంగ్లోయి ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే,ప్రజలందరికీ స్వచ్ఛమైన నీరు అందాలంటే,మౌలిక సదుపాయాలు సక్రమంగా జరగాలంటే,పరిసర ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచాలంటే,పట్టణంఅభివృద్ధి చెందాలంటే, మహిళలకు మేలు జరగాలంటే,ఉద్యోగాలు రావాలంటే రోహిత్ చౌదరి లాంటి వారు కచ్చితంగా గెలవాలి వారిని గెలిపించాలని రెండు చేతులు జోడించి అభ్యర్థించారు .రాష్ట్రాన్ని ద్వేషం పేరుతో,నాటకాల పేరుతో ధ్వంసం చేసేవారు ఒకవైపు అని,రాష్ట్రాన్ని పూర్వ వైభవం తీసుకురావాలని అభివృద్ధి చేయాలన్న కాంగ్రెస్ మరోవైపు అని,ప్రజలు ఆలోచన చేసి కాంగ్రెస్ వైపే నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుపతిలో అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి మినీ కన్వెన్షన్ హాల్ ప్రారంభం

**-శోభన్ బాబు తనయుడు.కరుణశేషు.**
**-మహబూబాబాద్ జిల్లా శోభన్ బాబు సేవా సమితి సభ్యులు..కట్ల వెంకన్న**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 31 (తరంగాలు)**




ఫిబ్రవరి రెండువ తారీఖున తిరుపతిలో ఏ బి ఎస్ ఎస్ ఎస్ మినీ ఫంక్షన్ హాల్ ప్రారంభం. శోభన్ బాబు తనయుడు కరుణ శేషు చేతులమీదుగా ప్రారంభించబడును. అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి సభ్యులు కట్ల వెంకన్న తెలిపినారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కలియుగ ప్రత్యక్ష దైవం అయినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల సన్నిధి తిరుపతి వద్ద అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఉభయ రాష్ట్రాల శోభన్ బాబు అభిమానులతో పాటు ఇక్కడికి వచ్చే భక్తుల సౌకర్యార్థం కొరకు ఏ బి ఎస్ ఎస్ ఎస్ మినీ ఫంక్షన్ హాల్ ని నిర్మించడం జరిగినది ఫిబ్రవరి రెండున ఉదయము 11 గంటలకు ప్రారంభం అవుతుందని కట్ల వెంకన్న అన్నారు దీనిని శోభన్ బాబు తనయుడు కరుణ శేషు ప్రారంభిస్తారని దేశవ్యాప్తంగా ఉన్నటువంటి శోభన్ బాబు అభిమానుల కుటుంబ సభ్యులతో పాటు ఇక్కడికి వచ్చే భక్తుల కొరకు అందుబాటులో ఉంటుందని తెలిపినారు వివిధ జిల్లాలలో శోభన్ బాబు పేరు మీద పలు సేవా కార్యక్రమాలు జరిగినవి మరియు విగ్రహాలు కూడా పెట్టడం జరిగినది శోభన్ బాబు ని రెండు తరాల వరకు కూడా గుర్తుంచుకునే విధంగా ఏ బి ఎస్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో తిరుపతిలో స్థానిక అభిమాను లైనటువంటి వీర ప్రసాద్ పర్యవేక్షణలో నిర్మించడం జరిగినది.

# ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేయాలి

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 31 (తరంగాలు)**




మహబూబాబాద్ జిల్లా పేదలు ముఖ్యంగా దళితులు ఆదివాసులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కందాల రంగయ్య అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు డి ఐ ఓ లక్ష్మీనారాయణకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ రకరకాల పేర్లతో చేస్తున్న దోపిడీలు అరికట్టాలని కోరారు. తగినన్ని నిధులు కేటాయించి ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలని సరిపడ డాక్టర్లు అవసరమైన పరీక్షలు మందులు ఆపరేషన్లు అందరికీ చేయాలని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఈ విషయం పట్ల దొంగ నిద్ర నటిస్తున్నారని అన్నారు. పేద సామాన్య మధ్యతరగతి ప్రజల ను వైద్యం పేరుతో విచ్చలవిడి దోపిడీ చేస్తూ కోట్లకు పరిగెత్తుతున్న మెడికల్ మాఫియాను నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని అన్నారు. సామాన్యుడికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా నిర్దిష్టమైన విధానాలు రూపొందించి అమలు చేయాలని అన్నారు. భారత రాజ్యాంగం ఇచ్చిన విద్య వైద్యం జీవించే హక్కులను కాలరాస్తున్న పెట్టుబడి దారి దోపిడీ విధానాన్ని ప్రతిఘటించాలని ఆయన అన్నారు. స్పందించిన అధికారి ఉన్నతాధికారులకు తెలియజేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధారావత్ సంతోష్, ఎర్రగొండ ఉమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సంస్థ ఐ ఐ హెచ్ ఆర్ సహకారంతో జె.వి.ఆర్ ఉద్యాన పరిశోధన స్థానంలో మిరప రైతులకు అవగాహన కార్యక్రమం






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 31 (తరంగాలు)**

జే.వి.ఆర్. ఉద్యాన పరిశోధనా స్థానంలో "క్షేత్ర దినోత్సవం మరియు రైతులకు మిరప సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, కోత అనంతర చర్యలు, నిల్వ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు షెడ్యూల్ తెగల ఉపప్రణాళిక మరియు షెడ్యూల్డ్ కులాల ఆర్థిక సహకారంతో నిర్వహించబడింది. ముందుగా క్షేత్ర దినోత్సవం లో భాగంగా భారతీయ ఉద్యాన పరిశోధన సంస్థ (ఐ ఐ హెచ్ ఆర్ ) వారు రూపొందించిన "అర్కా తేజస్వి" మిరప సాగుచేసిన రైతుల తోటల పరిశీలన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన జాతీయ సంస్థ ఐ.ఐ.హెచ్.ఆర్. డైరెక్టర్ డాక్టర్ టీ.కే. బెహరా మరియు గౌరవ అతిథిగా విచ్చేసిన శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి తో "అర్కా తేజస్వి" హైబ్రిడ్ మిరప సాగు చేసిన రైతులు తమ అనుభవాలను వివరిస్తూ ఈ హైబ్రిడ్ విత్తనం మిరప నల్లతామర ను తట్టుకుంటూ మంచి దిగుబడులు ఇచ్చిందని, జె.వి.ఆర్ ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు నాగరాజు మరియు ప్రశాంత్ లు క్రమం తప్పకుండా క్షేత్ర పర్యటనలు చేస్తూ తమకు సాగులో సాంకేతిక సలహాలను అందిస్తున్నారని తెలియచేసారు. అనంతరం జే.వి.ఆర్ ఉద్యాన పరిశోధన స్థానంలో ఏర్పాటు చేసిన "రైతు శిక్షణ కార్యక్రమం – రైతులు శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమం"లో శాస్త్రవేత్తలు రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి తగిన సూచనలు తెలియజేశారు. విశ్వవిద్యాలయ పరిశోధనా సంచాలకులు డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉద్యాన పరిశోధన స్థానంలో నాణ్యమైన జామ, మామిడి, కలొంద అంటు మొక్కలు అభివృద్ధి చేసి రైతులకు అందుబాటులో ఉంచుతున్నామని తెలియజేశారు. మల్యాల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ చీనా నాయక్ మాట్లాడుతూ ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు రైతులకు ఎల్లవేళలా సలహాలు సూచనల కోసం అందుబాటులో ఉంటారని, సాగులో ఎలాంటి సలహాలకైనా సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి మాట్లాడుతూ రైతులు మిరప సాగులో చీడపీడల నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలను పాటించాలని, రసం పీల్చే పురుగుల నివారణకు తప్పనిసరిగా ఒక ఎకరానికి 40 నుండి 50 నీలిరంగు మరియు తెలుపు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా ఈ పురుగుల ఉధృతిని తగ్గించవచ్చని, రైతులు తప్పనిసరిగా ట్రైకోడెర్మా, సూడోమోనాస్ బ్యాసిల్లస్ వంటి జీవన ఎరువులను వాడాలని, మార్కెట్లో సిఫారసు చేయని బయోస్ వాడొద్దని తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ మల్యాల లో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మరియు ఉద్యాన పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు, వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ అధికారులు అందరూ సమన్వయంతో రైతులకు సకాలంలో సలహాలు సూచనలు చేస్తున్న విధానాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టీ.కే. బెహరా మాట్లాడుతూ అర్క తేజస్వి మిరప చీడపీడలను తట్టుకొని అధిక దిగుబడులను ఇస్తోందని, దీనిని రైతులు సాగు చేస్తే పంటలపై పిచికారి మందుల వాడకం తగ్గించి తద్వారా, ఆరోగ్యవంతమైన పంటను పండించవచ్చని తెలిపారు. రాబోయే కాలంలో ఐ.ఐ.హెచ్.ఆర్ అభివృద్ధి చేసిన కూరగాయల రకాల విత్తనాలను మరియు పూలరకాల విత్తనాలను రైతులకు అందిస్తూ శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో ఉద్యాన రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి రైతుల సమస్యలకు రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్ పరిష్కార మార్గాలు తెలిపారు. ఐ.ఐ.హెచ్.ఆర్ శాస్త్రవేత్త డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆసక్తి ఉన్న యువ రైతులకు లాభదాయకంగా పూల సాగు విధానాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. కీటక విభాగ శాస్త్రవేత్తలు డాక్టర్ మాలతి, డాక్టర్ శ్రీధర్ మరియు డాక్టర్ అనిత కుమారి మాట్లాడుతూ మిరపలో నల్లి మరియు నల్ల తామర పురుగుల సమగ్ర యాజమాన్యం గురించి రైతులకు సలహాలు సూచనలు చేశారు. మిరపలో వచ్చే తెగుళ్ల వాటి నివారణ గురించి జె.వి.ఆర్.హెచ్. ఆర్.ఎస్ శాస్త్రవేత్త ప్రశాంత్ మరియు పరిశోధన స్థానం హెడ్ నాగరాజు తెలియజేశారు. అర్క తేజస్వి అభివృద్ధి చేసిన శాస్త్రవేత్త డాక్టర్ పొన్నం నరేష్ మాట్లాడుతూ మిరప సాగులో కోతానంతర చర్యలు, నిల్వ లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. మహబూబాబాద్ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీ జినుగు మరియన్న మాట్లాడుతూ పంటల వైవిధ్వీకరణ తోనే రైతులు లాభాలు ఆర్జించ్చవచ్చని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి ద్వారా మిరపలో వేరు కుళ్ళు తెగుళ్లను నివారించవచ్చని తెలిపారు. వరంగల్ జిల్లా జే.డి.హెచ్. శ్రీమతి సంగీతలక్ష్మి మాట్లాడుతూ రైతులు మిరప కోతానంతరం మరియు ఆరబెట్టేటప్పుడు, మిర్చిని సంచిలో నింపేటప్పుడు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. చివరగా ఆర్కా తేజస్వి మిరప హైబ్రిడ్ ను సాగు చేసి అధిక దిగుబడులను సాధించిన రైతులు బోడ యుగంధర్, బోడ వీరన్న, బోడ సుందర్, ధరావత్ లక్ష్మణ్, బోడ భద్రు, బోడ కాంతి, బోడ బాల్య లకు శాస్త్రవేత్తలు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఐఐహెచ్ఆర్ శాస్త్రవేత్తలు, జేవిఆర్ ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, మల్యాల కె.వి.కె శాస్త్రవేత్తలు, మహబూబాబాద్ మరియు వరంగల్ జిల్లాల ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారులు, వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, ఏ ఈ ఓ లు, పరిశోధన స్థానం స్టాఫ్, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు మరియు 200 మంది ఎస్సీ మరియు ఎస్టి రైతులు పాల్గొన్నారు.

# చిన్నారి యువాన్ ను ఆశీర్వదించిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్

**కేసముద్రం, జనవరి 31, (తరంగాలు)**

కేసముద్రం స్టేషన్ కు చెందిన తరాల రాధ-రమేష్‌ల కుమారుడు తరాల యువాన్ నామకరణ డోలహరణము వేడుకలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పాల్గొన్నారు. అనంతరం సమ్మయ్య గౌడ్ యువాన్ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకుంటూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నమ్మాళ్వార్, తరాల వీ రేష్ యాదవ్, చాగంటి శ్రీను, రవి, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట,జనవరి 3,తరంగాలు:**

చెన్నారావుపేట మండలం ఝల్లి గ్రామానికి చెందిన కేతిడి మధుసూదన్ రెడ్డి – సహస్ర రెడ్డి వివాహ మహోత్సవంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వాదించారు.వారితో పాటు చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మంద యాకయ్య గౌడ్,కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షులు బండి హరీష్, కేతిడి రవీందర్ రెడ్డి, చిలుపూరి వీరాస్వామి, అంబాల రంజిత్ కూమార్, నియోజకవర్గ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పీడిత శ్రామిక వర్గాల గొంతుక ప్రజాయుద్ధ నౌక గద్దర్

**–గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు....గుగులోతు కిషన్ నాయక్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 31 (తరంగాలు)**

మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద సామాజిక చైతన్య వేదిక దళిత గిరిజన ప్రజా సంఘాలతో ప్రజాయుద్ధ నౌక గద్దర్ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుగు లోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా భారతదేశంలో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం పీడిత శ్రామిక వర్గాల కోసం దేశమంతా తిరిగి చైతన్యపరిచి హక్కుల సాధన కోసం తన ఆటపాట గజ్జలు గొంగడితో లక్షలాది మందిని కదిలించిన గొప్ప యుద్ధనౌక తన ఉద్యోగాన్ని సైతం వదిలి ప్రజల చైతన్యమే ఊపిరిగా ఉద్యమాన్ని నడిపారు ఈ కార్యక్రమంలో అడ్వకేట్ వాసం ఆనంద్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి సిపిఐ ఎమ్మెల్ మాస్ సంయుక్త కార్యదర్శి పైండ్ల యాకయ్య సబ్ డివిజన్ కార్యదర్శి సామ పాపన్న బిఎస్పి రాష్ట్ర కన్వీనర్ మంద శశికుమార్ వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు గుంజే హనుమంతు వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు సంపంగి రామచంద్ర ఆంజనేయులు పాల్గొన్నారు

## 38 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగ అనంతరం అంబరాన్నంటిన పదవి విరమణ.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 31 (తరంగాలు)**

మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయంలో రెవిన్యూ విభాగంలో ధరణి సెక్షన్ లో తహసిల్దార్ సూపరింటెంట్ గా విధులు నిర్వహిస్తున్న వడియాల భద్రకాళి వెంకయ్య బాబుల 38 ఏళ్ల పాటు రెవెన్యూ విభాగంలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి మచ్చలేని మహిళగా పేరు సంపాదించి ఘనంగా పదవి విరమణ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.గతంలో మూడు జిల్లాల ఉద్యోగులతో పనిచేయడంతో తన యొక్క చురుకుతనం ముఖంలోని చక్కటి చిరునవ్వుతో ఉదయం నుండి రాత్రి వరకు అదే చిరునవ్వుతో అలసట లేకుండా అధికారులతో మమేకమై ఉన్నతాధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో తన కుటుంబ బాధ్యతలను మరిచి ఎన్నో అత్యుత్తమ ఉత్తమ అవార్డులను అందుకొని ఈరోజు తనతో పాటు 38 ఏళ్ల పాటు వివిధ హోదాల్లో వివిధ జిల్లాలలో పనిచేసిన అధికారుల మధ్య కుటుంబ సభ్యుల మధ్య బంధుమిత్రులతో పాటు జిల్లా ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) లెనిన్ వత్సల్ టోప్పో , అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వీర బ్రహ్మాచారి, రెవిన్యూ విభాగపు సుపరిండెండెంట్ లు,మదన్ గోపాల్,నారాయణమూర్తి, భగవాన్ రెడ్డి, వివిధ జిల్లాల నుండి వచ్చిన తహసిల్దారులు మరియు డిప్యూటీ తహసిల్దార్లు, మహబూబాబాద్ జిల్లా రెవెన్యూ ఉద్యోగులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సుద్దాల బిక్కేరు వాగును ఏరులై పారిస్తున్న జల ప్రదాత ఐలయ్యకి కృతజ్ఞతలు తెలిపిన సుద్దాల ప్రజలు



**ఆలేరు ఆర్సీ, జనవరి 31(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ జల ప్రదాత ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవతో గత రెండు సంవత్సరాల కాలం నుండి మనకు వర్షాలు పడకున్న రైతన్నలు ఇబ్బంది పడొద్దు అని ఆలోచించి గంధమల్ల రిజర్వాయర్ నుండి ఆలేరు వాగుకు నీటిని వదిలి ఒక సామాన్య కుటుంబంలోని రైతుబిడ్డగా సుద్దాల బిక్కేరు వాగును ఏరులై పారిస్తున్న జల ప్రదాత ఐలన్నకు సదా సుద్దాల ప్రజల కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి పిల్లలకు భోజనం వడ్డించిన కలెక్టర్ రాహుల్ రాజ్



**జనవరి 31(తరంగాలు):మెదక్ :** శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలం బ్యాతోల్ గ్రామపంచాయతీ లోని అంగన్వాడి కేంద్రం మరియు ప్రాథమిక పాఠశాల గ్రామ పరిసరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలు పనితీరు ఆదర్శం అని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భి ణీలు, బాలింతలు, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా చూడాలని అన్నారు. పిల్లలతో కలెక్టర్ కాసేపు ముచ్చటించి వారికి అందిస్తున్న పౌష్టికాహారం ఆహారం వివరాలను తెలుసుకొని, చిన్నపిల్లలకు కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డించి పిల్లలతో కలిసి ఆహారాన్ని తీసుకున్నారు. అంగన్వాడీ లోని పిల్లలతో కాసేపు సరదాగా గడిపారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా వారికి నేర్పిస్తున్న విద్యాభోదనలు, రైమ్స్ కలెక్టర్ ఆలకించారు. ఈ సందర్భంగా పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు . ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ స్వయంగా పాఠాలు బోధించి విద్యార్థిని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలను తిరిగి డ్రింకింగ్ వాటర్, కిచెన్ షెడ్, ఇతర సౌకర్యాలను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు.గ్రామంలో పారిశుద్ధ్య పనుల పరిశీలనలో, పారిశుద్ధ్య పనులకు సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు సూచించడం జరుగుతుందన్నారు. కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించి ,తీసిన చెత్తను డంపింగ్‌యార్డ్‌కు తరలించాలని ,దోమల వ్యాప్తిని నివారించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు .సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన నివారణ చర్యలు తీసుకోవాలనీ కలెక్టర్ తెలిపారు..ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రాచీన శివరామ ఆలయములో వసతి గృహం సమావేశ మందిరం నిర్మాణం కు శంకుస్థాపన



**మునుగోడు జనవరి 31(తరంగాలు)** మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ ప్రాచీన శివరామ ఆలయములో భక్తుల సౌకర్యార్థం భక్తులకు ఇబ్బందులు కలుగకుండా మండల కేంద్రానికి చెందిన పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యములో సుమారు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న వసతి గృహము, సమావేశ మందిరం టాయిలెట్స్ సదుపాయాల నిర్మాణాలకు శుక్రవారం రోజు ఆలయ చైర్మెన్ పాల్వాయి చెన్నారెడ్డి,కర్నాటి స్వామి యాదవ్,మిరియాల వెంకటేశ్వర్లు, పాల్వాయి యాదగిరి రెడ్డి,సింగం కృష్ణయ్య,యడవల్లి సురేష్ కుమార్,జి యాదయ్య,పందుల భాస్కర్ లు దాతలతో కలిసి,భూమి పూజ చేసి,శంకుస్థాపన చేశారు. పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ..ఆలయ అభివృద్ధికి నిత్యం పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు అభివృద్ధి చేయడం అభినందనీయం అన్నారు.దంపతులకు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు..బొడ్డు యాదయ్య, వెంకటేశ్వర్లు,పెరుమాల్ల ప్రమోద్ కుమార్,పందుల యాదయ్య, పాల్వాయి జితేందర్ రెడ్డి, సింగం గిరిధర్,దొమ్మాటి వెంకటయ్య,మిరియాల మధుకర్, బండారు మల్లేష్, అయితగోని నరసింహ,రావిరాల కుమారస్వామి, అర్చకులు శ్రీరామోజు మహేష్ బొల్లోజు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణంలో వేలగొంతుల లక్ష డప్పులు సన్నాహక సమావేశం





**-హాజరైన మంద కృష్ణ మాదిగ**



**ఆలేరు ఆర్సీ, జనవరి 31(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో వేలగొంతులు-లక్ష డప్పులు సన్నాహక సమావేశానికి హాజరైన మందకృష్ణ మాదిగ.డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ర్యాలీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం లక్ష డప్పులు వేల గొంతుల సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ జరగని సాంస్కృతిక ప్రదర్శన ఫిబ్రవరి 7 తేదిన హైదరాబాద్ లో జరగనుంది. మన ఆవేదన మన గోడు ఈ ప్రభుత్వానికి వినిపించేందుకు లక్షల డప్పులతో సిద్ధం అవుతున్నాం. హైదరాబాద్ సాంస్కృతిక ప్రదర్శన వచ్చే ప్రతి ఒక్కరు డప్పుతోనే రావాలి. లక్షల డప్పుల గుండె చప్పుడు ప్రభుత్వం వింటే మంచిది లేకుంటే భవిష్యత్తును వారే తేల్చుకోవాలి. వర్గీకరణ ముందుగా అమలు చేస్తా అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరి మాటలకు తలవొగ్గి వర్గీకరణ అమలు చేయడం లేదు. వర్గీకరణ అమలు చేయకుండా, ఉద్యోగులు భర్తీ చేస్తుండు.ఎస్సీ వర్గీకరణ అడ్డుకుంటుంది మాలలలోని కొంతమంది స్వార్ధపారులు. వాళ్లకు అంత శక్తి ఎలా వచ్చింది.వర్గీకరణకు అనుకూలంగా మూడు కమీషన్లు తీర్పు ఇచ్చింది.వర్గీకరణ అనుకూలంగా మూడు సార్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఎస్సీ వర్గీకరణ అడ్డుతగులుతుంది కాంగ్రెస్ పార్టీలోని మాలలే. ముప్పైఆరు సంవత్సరాలుగా ఏ పదవి తీసుకోలేదు ,ఏ కండువా మార్చలేదు. అన్ని పార్టీలు , అందరూ ప్రదానమంత్రులు వర్గీకరణకు అనుకూలంగా ఉన్న అడ్డుకుంటుంది కాంగ్రెస్ పార్టీలోని మాలలే. ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తే రేవంత్ రెడ్డినీ పదవి తీసేస్తాం అంటున్నారు కాంగ్రెస్ పార్టీలోని మాలలు. విటన్నిటినికి ఎదురకోవడం కోసమే లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన. ఈ ప్రదర్శనకు సబ్బండ వర్గాలు సంఘీభావం ప్రకటిస్తూ న్యాయం వైపు నిలబడ్డాయి అందరు ఫిభ్రవరి 7 న ఇంటిల్లిపాది సంకకో డప్పుతో బయలు దేరి రావాలి. భారీగా జన సందోహం హాజరైన ఈ సభలో యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, యం యస్ పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, యం ఆర్ పీ యస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, యం యస్ పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగలతో పాటు లాయర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు నాగారం అంజయ్య మాదిగ, దళిత ఐక్య వేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య మాదిగ, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాదిగ,సీనియర్ నేత వేముల అశోక్ మాదిగ,బండారు రవివర్ధన్ మాదిగ,మార్కెట్ చైర్మన్ కానుకుంట్ల రేఖ బాబు రావ్, సిరిపంగి సుభాష్ మాదిగ, కలకుంట్ల జయ మాదిగ, మేడి కోటేష్ మాదిగ, కొల్లూరి హరీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు వెలికి తీయడంలో తరంగాలు దినపత్రిక కృషి



**-తరంగాలు దినపత్రిక నూతన సంవత్సర- 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన నల్గొండ వన్ టౌన్ సిఐ ఎమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి**



**నల్గొండ ఆర్సి /జనవరి 31,తరంగాలు :** ప్రజా సమస్యలను వెలికితీయడంలో తరంగాలు తెలుగు దినపత్రిక కృషి చేస్తుందని నల్గొండ వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ రాజశేఖర్ రెడ్డి తరంగాలు దినపత్రికకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ భవిష్యత్తులో తరంగాలు దినపత్రిక మరింత ముందుకు వెళ్లి అభివృద్ధి చెందాలని కోరారు. తరంగాలు దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ సైదులు, రిపోర్టర్లు తాటికొండ సత్తిరెడ్డి తరంగాలు నల్గొండ డివిజన్. డిఎస్ యాదవ్,ఎండీ సయ్యద్, ఉయ్యాల లింగయ్య, లక్ష్మణ్, తాటికొండ రాఘవరెడ్డి. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు